


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 10 సెప్టెంబర్ 2025 16 పేజీలు


# పంచాయతీల్లో ఉత్సవ విగ్రహాల్లా

# ప్రత్యేకాధికారులు




- గ్రామ పంచాయతీల్లో పడకేసిన పరిపాలన
- ఇంచార్జ్ కార్యదర్శులతో పరిపాలన అస్తవ్యస్తం
- పారిశుద్ధ్య లోపంతో మంచాన పడుతున్న ప్రజలు



**సూర్య ఎండపల్లి**

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ పంచాయతీలలో పాలన పడకేసింది,ప్రత్యేక అధికారులు ఉత్సవ విగ్రహాలుగా మారి పంచాయతీలలో పాలనను పట్టించుకోవడం లేదని ప్రజల విమర్శిస్తున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయకపోవడంతో (మిగతా 2లో)

## యువతి అత్యాచారం కేసులో

# నిందితుడు అరెస్ట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతిపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు పెద్ది దక్షన్ మూర్తి ఏ దక్షిణామూర్తి (23)ను కరీంనగర్ త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వివరాలు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటన సెప్టెంబర్ 6న చోటుచేసుకుంది. బాధితురాలికి మత్తుమందు ఇచ్చి దురాచారానికి పాల్పడిన నిందితుడిపై క్రైమ్ నెంబర్ 343/2025, సెక్షన్ 64(2)(%వ) దీచీూ%, 2023 కింద కేసు నమోదు



చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో నిందితుడు తరచూ మద్యం సేవించడం, అశ్లీల వెబ్‌సైట్లు చూడడం వంటి చెడు అలవాట్లకు బానిసై ఉన్నాడని పోలీసులు తెలిపారు.ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం వహించినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సూచించారు.





## లోయర్ మానేరు డ్యాం నుండి

# దిగువకు నీటి విడుదల

- ఎల్ఎండి రెండు గేట్ల ఎత్తివేత
- 4000 క్యూసెక్కులు విడుదల

**సూర్య కరీంనగర్**

2లో






## విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**పెద్దపల్లి**

◆ రామగుండం ◆ కమాన్‌పూర్

◆ పాలకుర్తి ◆ అంతర్గాం

**సిరిసిల్ల**

◆ వేములవాడ టౌన్ ◆ వేములవాడ రూరల్

**కరీంనగర్**

◆ కరీంనగర్ రూరల్ ◆ శంకరపట్నం

◆ కొత్తపల్లి ◆ తిమ్మాపూర్

**జగిత్యాల**

◆ మెట్‌పల్లి టౌన్ ◆ వెల్గటూరు

◆ జగిత్యాల రూరల్ ◆ బుగ్గారం

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య

ఆసక్తి గలవారు సంప్రదించగలరు
కరీంనగర్ యూనిట్ కార్యాలయం
రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్
సెల్: 94929 83400


## ప్రజల్లో చైతన్యం

# నింపిన కాళోజీ

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2లో



## అభివృద్ధి పనులను సకాలంలో

# పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

2లో



# పంచాయతీల్లో ఉత్సవ విగ్రహాల్లా ప్రత్యేకాధికారులు

(మొదటి పేజి తరువాయి)

నిధుల లేమితో గ్రామ పంచాయతీలు ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో పూర్తి గా విఫలమవుతున్నాయి.రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ఎన్నికల నిర్వహించకపోవడంతో ప్రతి గ్రామపంచాయతీకి వివిధ హోదాల్లో ఉన్న గెజిటెడ్ ప్రత్యేక అధికారులను నియమించారు. ఇప్పటికే వారి సొంత శాఖలోనే పని భారం ఎక్కువ కావడంతో గ్రామ పంచాయతీల్లో తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తుండడం మరోవైపు గ్రామ కార్యదర్శుల కొరతతో ప్రతి గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శుల తోనే ప్రభుత్వం నెట్టుకొస్తుంది ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమన్వయ లోపంతో పంచాయతీలలో పాలన పడకేసిందని, గ్రామాల్లో కనీసం, బ్లీచింగ్ పౌడర్ విద్యుత్ బల్బు మార్చే పరిస్థితి లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబిలే సమయం మలేరియా ,డెంగ్యూ వంటి విష జ్వరాలతో ప్రజలు మంచాన పడుతున్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్థంగా తయారైంది. ముంజంపల్లి,ఉండేడ, మారేడుపల్లి గ్రామాల్లో పరిస్థితి అధ్వాన్నంగా ఉందని కనీసం చెత్తను డంపింగ్ యార్డు లకు తీసుకు వెళ్లడానికి ట్రాక్టర్లలో డీజిల్ లేదనే సమాధానం కార్యదర్శులు చెప్పడం కొసమెరుపు,ఈ క్లిష్ట సమయంలోనైనా పారిశుధ్య నిర్వహణ చేస్తేనే వ్యాధులను నియంత్రించ డానికి అవకాశం ఉంటుంది. గ్రామాల్లో డ్రైనేజీ, పారిశుద్ధ్య నిర్వహణ, ఎప్పటికప్పుడు చేపట్టేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.డి ఆర్ డి ఏ,పంచాయతీ రాజ్ , మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం , అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వెయిట్ మేనేజ్మెంట్ యూనిట్, సెగ్రికేషన్ షెడ్, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన వంటి అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో పంచాయతీ రాజ్ , మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి పనులు గ్రామీణ ప్రాంతాల్లో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులు ఆదేశించారు.మన జిల్లాలో 26 గ్రామ పంచాయతీ భవనాలు నిర్మాణం ప్రాధా న్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ముందుగా రెండు వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న ఆవాసాలకు మొదటి ప్రాధాన్యతగా, 1500 జనాభా ఉన్న ఆవాసాలకు తదుపరి ప్రాధాన్యతగా జిపి బోనా నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు.సిరిసిల్ల వేములవాడలో కోటి 28 లక్షల రూపాయలతో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయా లని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ క్రింద జిల్లాకు మంజూరైన 7 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ గ్రౌండ్ వచ్చేసి పూర్తిచేయాలని అన్నారు.జిల్లాలోని నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలలో సెగ్రిగేషన్ షెడ్డు ఉపాధి హామీ నిధులతో నిర్మించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి నెల త్రాగునీటి తం ఫున పై సమీక్ష నిర్వహించుకుని స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, జల్ జీవన్ మిషన్ పథకాలను వినియోగించుకుంటూ అవసరమైన కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేస్తూ ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు.జిల్లాలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో 100% టాయిలెట్ , త్రాగునీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్ ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాం తాల్లో కమ్యూనిటీ ఇంకుడు గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డిఏ శేషాద్రి, డిడబ్ల్యు ఓ లక్ష్మీ రాజ్యం, ఈ ఈ పి ఆర్ సుదర్శన్ రెడ్డి డిపిఓ షరీఫుద్దీన్ ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నాగార్జున డైరీ ఆర్థిక సహాయం

**సూర్య, హుజురాబాద్**



తమ సంస్థలో డ్రైవర్ గా పనిచేసి ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందిన మూల రాకేష్ కుటుంబానికి మంగళవారం నాగార్జున డైరీ యాజమాన్యం 15,00,000 రూపాయల బాండును అందజేసినట్లు డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్ రావు తెలిపారు. మూల రాకేష్ డైరీలో పాల వాహనం నడిపే వాడని, ఇటీవల విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మృతి చెందాడని, మృతుడు రాకేష్ కుమార్తె మూల శాన్వి పేరుపై పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి బాండ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున డైరీ ఏజీఎం ఆకునూరి సుధాకర్, సిసిఎం మల్లారెడ్డి, సూపర్ వైజర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా పార్కింగ్

## - ప్రధాన రహదారి పై ట్రాఫిక్ కష్టాలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ కు ఎదురుగా పార్కింగ్ స్థలం లేకపోవడంతో బ్యాంకు వచ్చిన కస్టమర్లు ప్రధాన రహదారి పై ఇష్ట రాజ్యాంగ పార్కింగ్ చేయడంతో జమ్మికుంట - కరీంనగర్ కు వెళ్లే వాహనదారులు, ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. ప్రధాన రహదారి పైన ద్విచక్ర వాహనాలు, కార్లు నడిరోడ్డుపై నిలపడంతో వాహనాల రద్దీ ఏర్పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు తీసుకొని రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసుకోవాలని వేడుకుంటున్నారు.



## గ్రూప్ - 1 అభ్యర్థులకు బిఆర్ఎస్ అండ

**సూర్య, హుజురాబాద్**



గ్రూప్ - 1 పరీక్ష అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, గ్రూప్ - 1 పరీక్షల్లో జరిగిన అన్యాయంపై బిఆర్ఎస్ గళం విప్పిందని టిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు విడపు అనురాగ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్, అనుబంధ సంస్థల నాయ కుల ఆధ్వర్యంలో కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిల చిత్రప టాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి విద్యార్థుల కోసం పోరాటం చేశాడని, గ్రూప్ - 1 పరీక్షలలో జరిగిన అన్యాయంపై అనేక సందర్భాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎప్పుడూ విద్యార్థుల పక్షాన బలమైన స్వరం వినిపించారని, అసెంబ్లీలోను, బయట రేవంత్ రెడ్డి నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, అభ్యర్థుల హక్కుల కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎప్పుడూ అండగా ఉన్నాడని అన్నారు. గ్రూప్ - 1 అభ్యర్థుల కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వంతో పోరాడిన తీరు, ధైర్యం ప్రతి యువకుడిలో నమ్మకాన్ని నింపిందని అన్నారు. హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి పెద్ద చెంపపెట్టు అని టిఆర్ఎస్వి నాయకులు వ్యాఖ్యానించారు. ఈ తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం బహిర్గతమైందని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న రేవంత్ రెడ్డి అసమర్థత మరోసారి రుజువైందని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ విడపు అనురాగ్, ఎండి. అంజదుల్లా ఖాన్, సంతోష్ గౌడ్, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**సూర్య, వీణవంక**



గుండెపోటుతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు... వీణవంక మండలంలోని శ్రీరాములపేట గ్రామానికి చెందిన మ్యాడగిని శ్రీనివాస్ (45) అనే వ్యక్తి మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. కాగా మృతుడు శ్రీనివాస్ కు భార్య, కొడుకు, బిడ్డ కలరు.

# లోయర్ మానేరు డ్యాం నుండి దిగువకు నీటి విడుదల

**సూర్య కరీంనగర్**

లోయర్ మానేరు జలాశయానికి సుమారు 8 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండడం, ఇప్పటికే 24.034 టీఎంసీల కెపాసిటీ గల డ్యామ్ నీటిమట్టం 23.516కు చేరుకోవడంతో మంగళవారం సాయంత్రం రెండు గేట్లు ఒక అడుగు మేర ఎత్తి 4000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.నీటి విడుదల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సిపి గౌస్ ఆలంతో కలిసి ప్రారంభించారు. ముందుగా పూజ కార్యక్రమం ప్రారంభించి స్విచ్ ఆన్ చేసి నీటి విడుదలను ప్రారంభించారు.

### ఈ సీజన్ కు తాగు, సాగునీటి కొరత లేదు

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

రాష్ట్రంలో వచ్చే ఏడాది సాగు, తాగునీటి కొరత లేదని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఎగువ నుంచి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో రెండు గేట్లు తెరిచి నాలుగు వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పంటలు సమృద్ధిగా పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.ఎల్ఎండి 920 అడుగుల నీటిమట్టానికిగాను 919.40 అడుగులకు చేరింది. మొత్తం 7642 ఇన్ఫ్లో వస్తుండగా స్పిల్ వే ద్వారా 4 వేల క్యూసెక్కులు, కాకతీయ కెనాల్ కు ఐదువేల క్యూసెక్కులు నీటి విడుదల చేస్తున్నారు.



# ప్రజల్లో చైతన్యం నింపిన కాళోజీ

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు తన కవిత్వం, రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పద్మవిభూషణ్, ప్రజాకవి కాళోజి నారాయణరావు 111వ జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజి తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని, ప్రజా అవసరాల కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. తెలంగాణ భాష, సాహితీ సేవకు అంకితమయ్యారని, అణిచివేత, అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని అన్నారు. కాళోజి మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలోని ఎంపి యుపిఎస్ పాఠశాలలో మంగళవారం కాళోజీ నారాయణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోన సత్యం మాట్లాడుతూ కాళోజీ నారాయణ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 9వ తేదిని తెలంగాణ మాండలిక భాషా దినోత్సవంగా ప్రకటించిందని, వారు ఎన్నో జాతీయ స్థాయిలో అవార్డులను గ్రహించి తెలంగాణ మాండలిక భాషకు కృషి చేసి భాషా అభివృద్ధిలో భాగంగా ఎన్నో పుస్తకాలు రచించి గొప్ప కవిగా పేరుగాంచారని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేణు, క్రాంతి, అంగన్ వాడి టీచర్లు లావణ్య, స్వరూప, ఆయమ్మలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల



## దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు

# ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు

**- మినీ డైరీ (పైలెట్ ప్రాజెక్టు) క్రింద పాడి గేదెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, చోప్పదండి ఎమ్మెల్యే**

**సూర్య బోయినపల్లి**



పాడి గేదెల పంపిణీ కార్యక్రమం ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలు ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు అందిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ డైరీ (పైలెట్ ప్రాజెక్టు) క్రింద పాడి గేదెల పంపిణీ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పాల్గొన్నారు.కాళోజీ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కాళోజి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, షెడ్యూల్డ్ కులంలో సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ద్వారా 19 మంది లబ్ధిదారులకు 38 గేదెలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు ఒక్కో కేంద్ర ద్వారా దాదాపు 12 లీటరు పాలు వస్తాయని, రోజుకు ఒక్కో గేదే పై 1000 రూపాయల పైగా సంపాదించే అవకాశం ఉందని అన్నారు.గేదెల పంపిణీ కార్యక్రమం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న కుటుంబాలు పేదరికం నుంచి బయటపడే ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రతి లబ్ధిదారులకు రెండు గేదెలను పంపిణీ చేస్తున్న నేపథ్యంలో రోజుకు 2000 వరకు సంపాదించు కోవచ్చని కలెక్టర్ తెలిపారు. పాడి రైతులు స్వయంగా వెళ్లి గేదెలను కొనుగోలు చేసి తీసుకుని రావడం జరిగిందని అన్నారు. గేదెల కోసం అవసరం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి గేదె ఆరోగ్యం ఆహారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ కరపత్రం అందించాలని కలెక్టర్ సూచించారు. పాడి గేదెల ఆరోగ్యం పట్ల లబ్ధిదారులు అప్రమత్తంగా ఉండాలని, వెటర్నరీ డాక్టర్ల సూచనలు సూచన తప్పకుండా పాటించాలని, నాణ్యమైన దాన పశువులకు అందజేయాలని కోరారు.లిచోప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ,లి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమాజంలో అత్యంత వెనుకబడిన దళితులను ఆదుకోవడానికి మంచి విద్య అందించడంతో పాటు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. పేద వర్గాలు చదువుకునే గురుకులాల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు,200 శాతం కాస్మెటిక్ చార్జిలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. గతం కంటే రెట్టింపుగా విదేశీ విద్యకు రేవంత్ సర్కార్ నిధులు విడుదల చేస్తుందని, గత సంవత్సరం 500 మంది వరకు దళిత వర్గాల బిడ్డలకు విదేశాలలో చదువుకునేందుకు 20 లక్షలు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ద్వారా దళిత వర్గాల విద్యార్థులకు మెరుగైన వస్తువులు కల్పనకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో క్యాబినెట్ లో నలుగురు దళిత వర్గాలకు చెందిన నాయకులకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని అన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ క్రింద మన సిరిసిల్ల జిల్లాలో అత్యధికంగా యూనిట్లు గ్రౌండ్ చేయడం జరిగిందని, సిరిసిల్ల జిల్లాలో మానవతా దృక్పథంతో ఆలోచిస్తూ క్షేత్రస్థాయిలో పనిచేసే కలెక్టర్ ఉండటం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని, ప్రజలకు సేవలు అందిస్తున్న కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. యూరియా సమస్యను చాకచక్యంగా పరిష్కరించడంలో కలెక్టర్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఇంటి పెద్దలాగా జిల్లా కలెక్టర్ పని చేస్తున్నారని అన్నారు. బోయిన్పల్లి మండలంలో దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికి పాడి గేదెలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయంతో పాటు పాడి పంటలు పెరిగితే పేద కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగవుతాయని అన్నారు. ముందుగా 40 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం కుదురుపాక లోని పశు వైద్యశాల ఉపకేంద్రాన్ని పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఎంపీడీవో జయశీల ఇన్చార్జి తహసిల్దార్ భూపేష్, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముధుగంటి సురేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్ జోగులపల్లి వెంకట రామారావు, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, మాజీప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నారు.



## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- చందుర్తి ఎస్సై జె. రమేష్**

**సూర్య చందుర్తి.**

ఈ నెల జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు,వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని పత్రిక ముఖంగా చందుర్తి ఎస్సై రమేష్ సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని,డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రజా కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజా కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కాళోజీ చిత్ర పటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ. వి.శ్రీధర్, డీవైఎస్ఓ రామ్‌దాస్, జిల్లా ఉద్యానశాఖ అధికారి లత, కలెక్టరేట్ ఏవో రామిరెడ్డి, అన్సర్ ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మారసం ఆధ్వర్యంలో కాళోజి జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



కాళోజి జయంతిని పురస్కరించుకొని మానేరు రచయితల సంఘం కార్యదర్శి ఆడెపు లక్ష్మణ్ అధ్యక్షతన కాళోజి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానేరు రచయితల సంఘం అధ్యక్షులు భూమేష్ పాల్గొని కాళోజి చిత్రపటానికి పుష్పాంజలులు ఘటించారు.ఈ కార్యక్రమంలో మానేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు టి.వి.నారాయణ,డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్,అంకారపు రవి,ఎలగొండ రవి, కామారపు శ్రీనివాస్,అఫిజ్,పోకల సాయికుమార్, అల్లే రమేష్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల వ్యాధులపట్ల అప్రమత్తంగా వుండాలి

**- గాలిపల్లి పల్లె ధవాఖాన వైద్యాధికారి కట్ట రమేష్**

**సూర్య. ఇల్లంతకుంట**




ఇటీవల కురిసిన భారీవర్షాలతో వరద ప్రభావిత ప్రాంతమైన ఎస్సీ కాలనీ లో సీజినల్ వ్యాదులు అరికట్టడంలో భాగంగా ఉచిత వైద్య శిభిరం ఏర్పా టు చేసి, ప్రజలం దరూ అప్రమత్తంగా వుండాలని గాలిపల్లి పల్లె ధవాఖాన వైద్యాధికారి కట్ట రమేష్ అవగాహన కల్పించారు. జిల్లా వైద్యాధికారిని డా.రజిత ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని గాలిపల్లి లోని ఎస్సీ కాలనీలో గాలి పల్లి పల్లె దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. శిబిరంలో 76 మందికి వైద్య పరీక్షలు నిర్వ హించారు.ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గాలిపల్లి పల్లె దవాఖాన పరిధిలోని 5 గ్రామాల ప్రజలు సీజ నల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలు ఎప్పటిక ప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోనెలా చూసుకోవాలన్నారు.నీరునిల్వ వుండకుం డా ప్రతిరోజూ డ్రై డే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని,వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో గాలిపల్లి పల్లె దవాఖాన ఏఎన్ఎం కవిత, ఆశకార్యకర్తలు భారతి, లక్ష్మి, సరిత, గ్రామస్థులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని చదువుకు ప్రభుత్వం ఆర్థిక భరోసా

**- లక్ష రూపాయల చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



పేద విద్యార్థిని చదువుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది, చదువు మధ్యలో ఆగిపోకుండా కళాశాలలో చెల్లించాల్సిన ఫీజు కోసం ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడోజు ఆశ్రిత హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు కళాశాలలో బీటెక్ మూడవ తరగతి చదువుతుంది. కళాశాలలో ఫీజు చెల్లించేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేదని, ఆర్థిక సహాయం చేయాలని హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించింది. స్పందించిన ప్రభుత్వం తగిన సహాయం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు సూచించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆశ్రిత తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఉన్నత విద్య అభ్యసించి, లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కూతురు చదువుకు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వం, సహకరించిన జిల్లా కలెక్టర్‌కు ఆశ్రిత తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతుని కుటుంబనికి ఆర్థిక సాయం హామీ ఇచ్చిన కలెక్టర్ ఎమ్మెల్యే

**సూర్య బోయిన్పల్లి**



మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి నిరుపేద కుటుంబానికి చెందిన పోతుల అరవింద్ (21) గత మూడు రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడు. తన నేత్రాలు సజీవం ఇట్టి విషయాన్ని వెంకట్రావుపల్లి గ్రామ యువకులు అందరు కలిసి మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో మాట్లాడి ఆర్థిక సహాయం అందజేస్తామని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకి, కలెక్టర్‌కు యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజి ఆశయాలను కొనసాగించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజి ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.మంగళవారం జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో ప్రజాకవి, పద్మవిభూషణ్, స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక కార్యకర్త కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాకవి కాళోజీ సేవలు, తెలంగాణ ఉద్యమానికి చేసిన



కృషి, అయన రచనలు తెలంగాణ సంస్కృతి, స్వేచ్ఛ, సమానత్వాన్ని ప్రతిబింభించాయని తెలిపారు. తెలుగు భాషా మాధుర్యం, సంపద, సంస్కృతి కలిగిన భాష అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కాళోజి జయంతి సందర్భంగా ప్రతియేట సెప్టెంబర్ 9న తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుని, రాష్ట్రానికి చెందిన సాంస్కృతిక కళాకారులను గుర్తించి ప్రభుత్వం పురస్కారాలు అందిస్తుందని తెలిపారు. "అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంచు, సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా" అని అన్నారు కాళోజీ. ఈ కార్యక్రమంలో బి.సి వెల్ఫేర్ అధికారిణి జి.సునీత, జిల్లా గ్రామీనాభి వృద్ధి శాఖ అధికారి రఘువరన్, డిపివో మదన్మోహన్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**సూర్య పెగడపల్లి**



త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి అన్నారు. మండలంలోని రాములపల్లి గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాఠం తిరుపతి అధ్యక్షతన పార్టీ జండా ఆవిష్కరించి, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారంతో రాములపల్లితో పాటు అనుబంధ గ్రామం రాంనగర్‌లో లక్షలాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ, స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాదారపు కర్ణాకర్ రావు, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, రాజు ఆంజనేయులు తోట గంగాభవాని శ్రీనివాస్, ఉప్పులాంచ లక్ష్మణ్, వెల్మ సత్యనారాయణ రెడ్డి, తోట మహేందర్, లింగయ్య, కట్ల తిరుపతి మడిగేల తిరుపతి, కాశెట్టి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలి

**- మున్సిపల్ కమిషనర్‌కు యువజన సంఘాల వినతి**

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలో వివిధ కాలనీలలో నెలకొన్న సమస్యలతో పాటు అత్యవసర పనులకు నిధులు కేటాయించి ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని పట్టణ యువజన సంఘాల నాయకులు మునిసిపల్ కమిషనర్ మనోహర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలి తప్ప డివైడర్ల ఎత్తు పెంచటానికి నిధులు అనవసరంగా ఖర్చు చేయడం ఏంటని ప్రశ్నించారు.పట్టణ శివారు కాలనీలతో పాటు,వివిధ వార్డులలో మురికి కాలువలు,సిసి రోడ్లు నిర్మాణాలు చేపట్టాలని,ముఖ్యంగా రాయికల్ పట్టణంలో బస్టాండ్‌లో సెల్టర్ నిర్మించాలని,ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించాలని,అలాగే రామాజీపేట,మైతాపూర్ వెళ్ళే దారుల్లో కల్వర్టు బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేయాలని కమిషనర్‌కి వినతి పత్రం అంద జేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, కన్నాక మహేందర్, బీజేపీ పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, నాయకులు సమల్లా సతీష్, శ్రీను, సంతోష్, మహేష్, సుమన్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన శిబిరం

**సూర్య జగిత్యాల అర్బన్**



జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో సిడిపిఓలకు, ఐసిడిఎస్ సూపర్వైజర్లకు మంగళవారం ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై వీలైనంత ఎక్కువగా అవగాహన కల్పించవలసిన బాధ్యత ఉద్యోగస్తులపై ఉందని సూచించారు. మాతా శిశు సంరక్షణలో ఐసిడిఎస్ సిబ్బంది యొక్క సేవలు ఎనలేనివని, వారి కృషిని అభినందించారు. గర్భవతులకు బాలింతలకు హెచ్ఐవి వ్యాధి సోకకుండా తగిన జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించాలని సూచించారు. జిల్లా ఎయిడ్స్ లెప్రసీ టీబి నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందని సూచించారు. అనంతరం హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందే విధానము దాని యొక్క లక్షణాలు గురించి స్లైడ్ షో ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్, పూర్వ జిల్లా హెచ్ఐవి కోఆర్డినేటర్ సురేందర్ రెడ్డి, జిల్లాలోని సిడిపిఓలు,ఎసిడిపివోలు,అంగన్వాడీ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు గణేష్ ఉత్సవ సమితి విశ్వహిందూ పరిషత్ నాయకుల సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలో రెండు రోజుల పాటు జరిగిన గణేష్ నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కల్పించిన పోలీస్ శాఖకు గణేష్ ఉత్సవ సమితి & విశ్వహిందూ పరిషత్ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పి రఘు చందర్, పట్టణం సి ఐ కరుణాకర్, పట్టణ ఎస్.ఐ కుమారస్వామి, రాజుకిరణ్, సుప్రియ, మల్లేశంలను మంగళవారం సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు బోయిని పద్మాకర్, అధ్యక్షుడు జిట్టవేణి అరుణ్ కుమార్, కార్యదర్శి పరంధం, విహెచ్పి జిల్లా కోశాధికారి ర్షాములు, జిల్లా సహా కార్యదర్శి సంతోష్,భజరంగ్ దళ్ టౌన్ కన్వీనర్ పాదం మహేందర్, ఉత్సవ సమితీ సభ్యులు, లింగంపేట శ్రీనివాస్, యాంకర్ సుధాకర్, ఠాగూర్ కిషోర్ సింగ్, అరవ లక్ష్మి, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మంగళవారం పర్యటించి పంచాయతీ భవన నిర్మాణ పనులను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.జగిత్యాల రూరల్ మండలం కండ్లపెల్లి గ్రామంలోని మోడల్ స్కూల్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈ జిఎస్) ద్వారా మంజూరైన అంగన్వాడీ కిచెన్ షెడ్ పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంజనీరింగ్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎంపీడీవో రమాదేవి, తహసిల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



కాళోజీ జయంతి సందర్భంగా మండలంలోని మేడిపల్లి (పడమర) గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస, క్విజ్ పద్యాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. తెలుగు పండిత్ సొప్పరి శ్రీనివాస్ తెలంగాణ భాష యాస, చరిత్రపై విద్యార్థులకు వివరించారు. అనంతరం శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగమణి, ఉపాధ్యాయులు శ్రీదేవి, పద్మ లత, పుప్పాల నాగన్న,జ్యోతి, లక్ష్మి, భీమన్నలు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పోటీతత్వాన్ని అలవర్చుతాయి

**సూర్య,రాయికల్**



క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు పోటీతత్వాన్ని అలవర్చుతాయనీ రాయికల్ మండల తహసిల్దార్ నాగార్జున,ఎంపిడిఓ చిరంజీవి అన్నారు. మండలంలోని భూపతిపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడలను మండల రెవెన్యూ అధికారి నాగార్జున,ఎంపీడీవో చిరంజీవి,మండల విద్యాధికారి రాఘవులు,ఎంపీవో సుష్మలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని,క్రీడల వల్ల క్రమశిక్షణ తోపాటు,వ్యక్తి పరిపూర్ణ వికాసానికి ఉపయోగపడతాయని అన్నారు. ఆటలలో గెలుపోటములు సహజమని, మానసిక విద్యతో పాటు శారీరక విద్య అవసరమని అన్నారు.ఇట్టి క్రీడల్లో దాదాపు 18 గ్రామాల నుండి జట్లు హాజరవ్వగా,350 మంది విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యువి రమణి,ఎస్.జి.ఎఫ్ కన్వీనర్ కృష్ణ ప్రసాద్,ఆర్గనైజర్ రాజగోపాల్,మండల వ్యాయామ ఉపాధ్యాయులు,ఆశ వర్కర్ అనురాధ,ప్రశాంతి,ఎ.ఎన్.ఎం జలజ, గ్రీన్ వుడ్ స్కూల్ కరస్పాండెంట్ మహేష్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మందుల కంపెనీ యజమానికి జైలు శిక్ష లేదా జరిమానా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కళింగ హెల్త్ కేర్ అనే కంపెనీ యజమాని వివేక్ కుమార్‌కి వారం రోజుల జైలు శిక్ష లేదా రూ 40,000 జరిమానా విధిస్తూ జగిత్యాల మొదటి అదనపు న్యాయమూర్తి శ్రీనిజ మంగళ వారం తీర్పు చెప్పినట్టు జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వి.ఉపేందర్ తెలిపారు. 2024 జులై నెలలో మాక్సికాం సివి అనే మందు శాంపుల్ తీసి టెస్టింగ్ నిమిత్తం హైదరాబాద్ ల్యాబ్‌కు పంపించగా ఆ మెడిసిన్ నాణ్యత లేనిదిగా ల్యాబ్ నుంచి రిపోర్టు వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందని వివరించారు. ఈ కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి కంపెనీ యజమానికి 40,000 జరిమానా లేదా ఒక వారం జైలు శిక్ష విధించినట్లు జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్-2025లో ఉత్తమ ర్యాంక్ సాధిద్దాం

**- అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ**

**సూర్య-గోదావరిఖని**

స్వచ్ఛ సర్వేక్షణ్-2025లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంకు సాధించేందుకు నగరపాలక సిబ్బంది పూర్తిస్థాయిలో కృషి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ ఆదేశించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్ - 2025 పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్-2025 లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు అవసరమైన ఎఫ్.ఎస్.టి.పి, డి.ఆర్.సి.సి, కంపోస్ట్ యార్డ్, డంపింగ్ యార్డ్, ఓడిఎఫ్ ప్లస్ ధ్రువీకరణతో పాటు



యంత్రాలు, మౌళిక వసతులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. తడి చెత్త, పొడి చెత్త ఇంటి వద్దనే వేర్వేరుగా సేకరించి రీసైకిలింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ఎక్కువ మార్కులు పొందే అవకాశం ఉన్న దృష్ట్యా సిబ్బంది దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2025 లో మొత్తం 12,500 మార్కులు ఉండగా గరిష్ట మార్కులు సాధించడానికి అందులో పేర్కొన్న ప్రతి అంశంపై అవగాహన పెంపొందించుకొని అమలు పరచాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన వారికి జరిమానా విధించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఎకో వారియర్స్ కన్సల్టెన్సీ ప్రతినిధులు శివ కృష్ణ, కరుణాకర్, మహేంద్ర పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తో స్వచ్ఛ సర్వేక్షణ్ -2025 మార్గదర్శకాలు వివరించడంతో పాటు మెరుగైన ర్యాంకు సాధించడానికి అనుసరించాల్సిన మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ వర్క్ షాప్‌లో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, మెప్మా టిఎంసి మౌనిక తో పాటు వార్డు అధికారులు, సిఓలు సానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లు, ఆర్.పిలు పాల్గొన్నారు.

## మృత మరణాలపై డిఎంహెచ్వో సమీక్ష


**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో మృతమరణాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాఘవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఒక మృత మరణం జరుగగా అందుకు సంబంధించిన కారణాలని పీహెచ్సీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మాతృ మరణాలు నివారించుటకు ఎర్లీ రిజిస్ట్రేషన్, నాలుగు ఏ.ఎన్.సి పరీక్షలు, బర్త్ ప్లానింగ్ చేయడం, హైరిస్కు గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి తగిన చికిత్స లను అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది, ఆశలు గర్భవతులను 12 వారాలలోపు గుర్తించాలని డిఎంహెచ్వో ఆదేశించారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రామ్ అధికారులు, డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్. బి.కిరణ్ కుమార్, గైనకాలజిస్టులు డాక్టర్ సదానందం, డాక్టర్ స్రవంతి, అనస్తీయా డాక్టర్ భవాని, వైద్య అధికారి డాక్టర్ మమత, వి.జమున, నర్సింగ్ సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాళోజీ కృషి మరువలేనిది

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య అన్నారు. మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాచకులకు అన్నదానం

**సూర్య- సుల్తానాబాద్**



బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కూతురు హాసిని గౌడ్ 10వ జన్మదినం సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని యాచక మహిళలకు చీరలు, పురుషులకు బట్టలు పంపిణీ చేసారు. అనంతరం యాచకులకు అన్నదానం చేశారు. బిసి రిజర్వేషన్ అనుకూలిస్తే బిఆర్ఎస్ తరపున జడ్పిటిసి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థి తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మండలంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో గుర్తింపు పొందుతున్నారని యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు, సరేష్, దేశెట్టి రమేష్ రమాకాంత్, వినయ్, అంజి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలల చట్టాలపై అవగాహన సదస్సు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని ధూళికట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మహిళా సాధికారత కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో- ఆర్డినేటర్ దయా అరుణ, చైల్డ్ కౌన్సిలర్ బి.వెంకటస్వామిలు మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణ, లింగ నిర్ధారణ, అస్పృశ్యత, బాలల హక్కులు, చట్టాలు, బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం, బాల్య వివాహాలను అరికట్టాలని, చైల్డ్ హెల్ప్ లైన్, ఋతు క్రమం, సైబర్ నేరాలపై, మాదక ద్రవ్యాలు, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్‌లపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ ఎం బిజిలి సదయ్య, రవీందర్, చంద్రశేఖర్, పి. శ్రీధర్, జ్యోతి, శ్రీశైలం, శ్రీనివాస్, సుగుణ ప్రేమ లీలా, శ్రీదేవి, సంపత్ రెడ్డి, బాబు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**సూర్య మంథని**



కాళోజి నారాయణ రావు జయంతి సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో ఐక్యూఏసీ, ఎన్ఎస్-ఎస్, తెలుగు విభాగం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పరిషయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఆయన కృషికిగాను భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారంతో గౌరవించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్, ఫర్జానా, రజిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వి వాణిశ్రీ సూచించారు. మంగళవారం ఆశ నోడల్ సూపర్వైజర్‌ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు కీటక జనత వ్యాధుల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఇంటింటా జ్వరం తదితర రోగాల పట్ల సర్వే కొనసాగించాలని సూచించారు. డ్రై డే, ఫ్రైడే నిర్వహించాలని అన్నారు. గర్భిణీ స్త్రీల వివరాలను నమోదు చేసుకుని వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని, ఏఎన్సి పరీక్షలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవలను వివరిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా ప్రోత్సహించాలని, గర్భిణీ స్త్రీలు 102 సేవలు ఉపయోగించుకొనేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రామ్ అధికారులు, డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి.కిరణ్ కుమార్, దయమని జిల్లా ఆశ నోడల్ అధికారి పాల్గొన్నారు.

## ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో పచ్చదనం కార్యక్రమం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో అభయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను పంపిణీ చేసి ఆశ్రమ ఆవరణలో సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులైనటువంటి సీతారామ రెడ్డి మాట్లాడుత ట్రస్ట్ సభ్యులు ఆశ్రమాన్ని పలుమార్లు సందర్శించి ఇక్కడ ఉన్నటువంటి పెద్ద వారికి ఎ రకాలుగా సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఇప్పుడు వారు పచ్చదనాన్ని పెంచే కృషిలో భాగంగా ఆశ్రమం ఆవరణలో 50 మొక్కలను పంపిణీ చేసి వృద్ధులతో కలిసి మొక్కలను నాటారు. ఆశ్రమ నిర్వాహకులు ట్రస్ట్ వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఆనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్పర్సన్ వెల్ది కవిత వెల్ది అనంత రాములు వైస్ చైర్పర్సన్ రంగిశెట్టి వెంకన్న, ట్రస్ట్ ఆర్గనైజర్ గరిగంటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా కేశవరెడ్డిని సన్మానించిన కలెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయం తి వేడుకలను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు-2025 లో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయు డిగా ఎంపికైన అబ్బు కేశవరెడ్డిని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా విద్యాధికారి మాధవి శాలువాతో సత్కరించి,అవార్డును బహూకరించడం జరి గింది. సెంటినరీ కాలనీలోని ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి గత 35 సంవత్సరాల నుండి విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా బోధనను అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేసినందుకు గాను అబ్బు కేశవ రెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం జరిగింది. ఈ ఉత్తమ ఉపాధ్యాయునిగా అబ్బు కేశవరెడ్డి ఎన్నిక పట్ల టిఆర్ఎస్ ఏంఏ జిల్లా నాయకులు యాదగిరి శేఖర్ రావు, బుచ్చిరెడ్డి సంజీవ్, అల్లంకి శ్రీనివాస్, విజయానంద్, పాఠశాల ఇంచార్జ్ గోవర్ధన్ రావు, ఉపాధ్యాయులు రవీందర్, వీర్రాజు, దేవదాసు, విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ వెంకట రమణ, జూనియర్ అసిస్టెంట్ శ్రీలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మంజులతకు సన్మానం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని తుర్కలమద్దికుంట గ్రామంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మంజులతను ముత్యాల రాజయ్య, మాజీ వైస్ ఎంపీపీ మాజీ ఎంపీటీసీ తిరుపతి, ఎండి చాంద్, జయరాజ్ తిరుపతి, చంద్రయ్య, స్వామి బాబు లు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

# బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో యూరియా కొరత లేదు

## - పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ఒక్కరోజు కూడా యూరియా కొరత లేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రైతులకు యూరియా కొరత ఏర్పడిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ నుండి సుల్తానాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాహసిల్దార్ జగదీశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు కొట్టె రవీందర్, జక్కె రవీందర్, బండ రవీందర్ రెడ్డి, కొనకటి మల్లారెడ్డి, గోనే శ్యామ్, బుర్ర సదానందం గౌడ్, కదురు సతీష్, ఆడెపు రాజు, జెట్టి దేవన్న, కొల్లూరి రాయమల్లు, బైరం రమేష్, సిరికొండ కొము రయ్య, తీగల నాగరాజు, నిదాన పురం దేవయ్య, దాసరి రమేష్, బొల్ల మల్ల శంకర్, మాదాసి చందు, ఎండి ఇబ్రహీం, రానవేన మానస, నరెడ్ల సదయ్య, గొడుగు మల్లయ్య, సుధాటి కరుణాకర్ రావు, జంగా సుఖేందర్ రెడ్డి, జంగ శ్రీనివాస్ రెడ్డి, ముస్కు తిరుపతి, నూనేటి కుమార్, కూకట్ల నవీన్, ధర్మల రవి, గూడెపు కిరణ్, దొంతర వీణ ప్రభాకర్, అల్లం రాజయ్య, చంద్రయ్య, రాజయ్య,ఆయా గ్రామాల టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే కార్యవర్గానికి సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



జగిత్యాల జిల్లా టీయూడబ్ల్యూజే (హెచ్143) ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి కోరుకంటి విజయ్,కోశాధికారి ఎనుగందుల గోపిగౌడ్,ఉపాధ్యక్షులు ఇలియాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీగద్దె రత్నాకర్‌లను మెట్‌పల్లి ప్రెస్ క్లబ్(టీయూడబ్ల్యూజే హెచ్ 143) అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరుల సమస్యల పరిష్కారం కోసం కలిసి కట్టుగా కృషి చేయాలని, అలాగే యూనియన్ బలోపేతానికి సహకరించాలని,విలేకరులకు అండగా ఉంటూ సేవలు అందించాలని కోరారు.ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (హెచ్143) ప్రింట్ మీడియా జిల్లా జాయింట్ సెక్రటరీ బిజ్జారపు నవీన్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బిజ్జారపు రఘునాథ్,ప్రధానకార్యదర్శి పుల్ల శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి దురిశెట్టి హరీష్,విలేఖరులు స్వరూప్,అనిల్,స్మరన్ బాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు....

**సూర్య - పెద్దపల్లి రూరల్**



కాళోజీ జయంతిని పురస్కరించుకొని పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తెలుగు శాఖ ఆధ్వర్యంలో "తెలంగాణ భాషా దినోత్సవం" వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ తెలుగులో ఉన్న విభిన్న మండలి కలలో తెలంగాణ మాండలికం విలక్షణమైనదని, తెలంగాణ భాషకు యాసకు కాళోజి చేసిన సేవ ఎనలేనిదని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. సతీశ్ కుమార్ కాళోజీ తెలంగాణ భాషకు చేసిన సేవను మన, ప్రస్తుతం దేశ వ్యాప్తంగా మాండలికల గ్రంథస్థ ప్రయత్నాన్ని గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అక్కడ మీకు కోఆర్డినేటర్ డాక్టర్ జి పురుషోత్తం, అధ్యాపకులు బి.మురళి, డాక్టర్ సిహెచ్. మారుతి, డాక్టర్ ఏ.నారాయణ, శ్రీ షకూర్, కే.సునిత,ఆర్ సునీత కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను నిర్వ హించారు. కాళోజీ నారాయణ రావు చిత్రప టాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బద్రి శైలజారాణి, ఎంపీవో ఉమేష్, యం.వరలక్ష్మి, రామకృష్ణ, ఇ.జి.యస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పెద్దపల్లి డిఈఓ మాధవి అన్నారు. మంగళవారం పట్టణంలోని సుభాష్ నగర్ లో గల క్రిసెంట్ పాఠశాలలో ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలను సిఐ ప్రవీణ్ కుమార్, క్రిసెంట్ స్కూల్ చైర్మన్ అయాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని చదువుతోపాటు క్రీడలు కూడా జీవితంలో ముఖ్యపాత్ర వహిస్తాయని వివరించారు. పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలలో రాణిస్తే గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చునని ఆర్చరీ ఛాంపియన్ చికిత తానిపర్తి గురించి ఉదాహరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేందర్, క్రిసెంట్ హై స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ జమీరుద్దీన్, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, డివైఎస్ఓ ఏ. సురేష్, ఎస్జిఎఫ్ సెక్రటరీ కే.లక్ష్మణ్, పిఈటి సంఘం అధ్యక్షులు డాక్టర్. వేల్పుల సురేందర్, పెట టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు శోభ, మండల కన్వీనర్లు శైలజ, కుమార స్వామి, సౌజన్య, క్రిసెంట్ హైస్కూల్ పిఈటిలు రాజేందర్, మోహన్, నజీమ్ పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి గురవుతున్న గ్రంథాలయాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



విజ్ఞాన బండాగారాలైన గ్రంథాల యాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురవుతున్నాయని పెద్దపల్లి సిపిఎం మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ అన్నారు. మంగళవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన గ్రంథాలయాల పరిస్థితి మాత్రం మారడం లేదని విమర్శించారు. జిల్లా గ్రంథాలయానికి సరైన భవనం లేకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉద్యోగ సాధనలో దిక్సూచిలా ఉండాల్సిన జిల్లా గ్రంథాలయం అరకొర వసతులతో శిథిలావస్థకు చేరిందని వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేసి నూతన గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిపెల్లి రవీందర్, నాయకులు జిల్లాల ప్రశాంత్, సూరజ్, రాజు, మణిరత్నం, అనిల్, రామచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ నారాయణ రావు జయంతి..

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ కవి, ఉద్యమకారుడు కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మోహన్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరిపారు. వారితో పాటు మేనేజర్ వెంకట లక్ష్మీ, జవాన్ ముజీబ్, సిబ్బంది ఉన్నారు.

## తెలంగాణ భాషా సాహిత్య, సంపాదకుడు కాళోజీ

**సూర్య,రాయికల్**



తెలంగాణ భాషా సాహిత్య,సంపాదక ముఖద్వారం కాళోజీ నారాయణరావుని రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు. మంగళవారం కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని పాఠశాల సముదాయం పరిధిలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ కథలను, నా గొడవ కవితలను తెలిపారు.ఆయన కథల్లో స్వచ్ఛత,సూటిదనం,నచ్చని విషయాలపై నిరసన సమాజ శ్రేయస్సు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. బడిపలుకుల భాష కాదు,పలుకు బడుల భాష కావాలని కాళోజీ తెలంగాణ యాసకు ప్రాముఖ్యత ఇచ్చారని చెప్పారు.అనంతరం ఉపన్యాసాలు వ్యక్త పరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయం ఆర్ పి లు ఎం.సతీష్,సి.హెచ్ రాజేందర్ ఎలిగేటి నరేశ్,యల్. యఫ్ యల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి,కిరణ్ కుమార్, శ్రీనివాస్,దేవలక్ష్మి,స్నేహలత, పద్మ,వేల్పుల గంగారాజం,వి.జ్యోతి,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల రిటైర్డ్ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలో రిటైర్డ్ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని మంగళవారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్ వేదికగా ఎన్ను కున్నారు.ఇట్టి ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా తిరుకోవెల వెంకట నర్సయ్య, అధ్యక్షులుగా ఏనుగు రాజారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా బత్తిని నిరంజన్,కోశాధికారిగా సింగని రాందాస్, అసోసియేషన్ అధ్యక్షులుగా సిలువేరి ఆశన్న, ఉపాధ్యక్షులుగా కడార్ల లక్ష్మీ నర్సయ్య, రాములు, నిర్వహణ కార్యదర్శిగా శ్రీనివాసరావు,ఆకు నర్సయ్య,ప్రచార కార్యదర్శిగా సిలివేరి నర్సయ్యను ఎన్నుకున్నారు.

## విశ్వశాంతిలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ రచయిత కాళోజీ నారాయణరావు 100వ జయంతి సందర్భంగా కాళోజీ పుట్టిన రోజైన సెప్టెంబరు 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిందనీ, తెలంగాణలో భాషా,సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ నుండి రాష్ట్రస్థాయి కాళోజీ సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేస్తారన్నారు.1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ కాళోజీ పొందారని, అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్ణయించి గౌరవిస్తుందన్నారు. పుట్టుక నీది,చావు నీది,నీ బ్రతుకు దేశానిది అను నినాదాన్ని ప్రత్యేకంగా విద్యార్థినీ విద్యార్థులతో పాటు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత,విద్యానివేష్,ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, అప్పుర్,షారూ,రజిత,సంజన,ఇందుజ,మంజుల,శ్రీజ,సౌజన్య,నిహారిక,కవిత, స్రవంతి,సాయి హర్ష,మమత,అనూష తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని బాపూజీ నగర్‌లో గల మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్లో మంగళవారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1984-85 విద్యా సంవత్సరంలో పదో తరగతిని అభ్యసించిన పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా వైద్య సిబ్బంది అప్రమత్తమై వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో డిస్పో గ్లాస్‌లలో, కంటైనర్స్‌లో వాటర్ నిలిచిపోయి దోమలు వృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని, డ్రై డే కార్యక్రమంలో భాగంగా నీటి నిలువ ఉన్న పాత్రలను పారబోసి స్టాగ్నట్ అయిన వాటర్ లో ఆయిల్ బాల్స్ వేయడం, గంబుసియా చేపలు వదలడం వలన దోమ లార్వాలు వృద్ధి చెందకుండా ఉంటాయని తద్వారా జ్వరాల వ్యాప్తి తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు సంఖ్య 90 శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు. వైద్యాధికారులకు సూపర్‌వైజర్‌లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీల సంఖ్య చాలా తక్కువగా ఉందని పని తీరు మెరుగు పరుచుకోవాలని హెచ్చరించారు. వచ్చే మూడు నెలలలో డెలివరీల సంఖ్య 90% శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చేయించాలని ఆదేశించారు. ఈ.డి.డి. సమీపంలో ఉన్న గర్భిణులను గుర్తించి టీం సహకారంతో ప్రభుత్వ దవాఖానలో డెలివరీలు అయ్యేటట్లుగా మోటివేషన్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్, ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ అర్చన డిపిఓ రవీందర్, ఏఎంఓ సత్యనారాయణ, ఆరోగ్య విద్య బోధకులు భూమేశ్వర్, తరాల శంకర్, రాజేశం, శ్రీధర్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### రైతులకు సరిపడా యూరియా అడుగుతే

# సిపిఐ నేతలను అరెస్ట్ చేస్తారా?

## - యూరియా తెప్పించలేని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను రైతులు నిలదీయండి
## - సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**సూర్య కరీంనగర్**




రైతులకు సరిపడా యూరియా తెప్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలపడానికి వెళుతున్న సిపిఐ నేతలను అక్రమంగా అరెస్టు చేస్తారా? యూరియా తెప్పించలేని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను రైతులు నిలదీయాలని, రైతులంటే బిజెపికి ఎందుకంత అలుసని, రైతులంతా ఏకమైతే బిజెపి మంత్రులను, ఎంపీలను ఎక్కడ కూడా తిరగకుండా తరిమి కొడతారని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత వల్ల రైతులు రోడ్డెక్కుతున్నారని, రైతన్నలు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కేంద్ర మంత్రులు పట్టించుకోవడంలేదని రాష్ట్రానికి సరిపడా యూరియా తీసుకురావడంలో బండి సంజయ్ ఇతర బిజెపి ఎంపీలు పూర్తిగా విఫలం చెందారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రైతులకు సరిపడా యూరియాను తీసుకురావాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ ఎంపీ, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి సిపిఐ నేతలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆ సందర్భంగా పోలీసులకు సిపిఐ నేతలకు తోపులాట జరిగింది. ఎట్టకేలకు సిపిఐ నేతలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో సిపిఐ నాయకులను కార్యకర్తలను తెలవారుజామునే అరెస్టు చేసి ఆయా మండలాల్లోని పోలీస్ స్టేషన్లకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మీ, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్, బావండ్ల పెల్లి యుగేందర్, బీర్ల పద్మ, కొట్టే అంజలి, రామారాపు వెంకటేష్, రైతు సంఘం జిల్లా నాయకులు గోలి బాపురెడ్డి, కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి, నాయకులు కేశబోయిన రాము, మామిడిపల్లి హేమంత్ కుమార్, మల్లేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ మైనారిటీల సంక్షేమానికి కృషి

## - క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులు ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ క్రైస్తవుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వారు రాజకీయంగా, సామాజికంగా ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు. ప్రభుత్వ పథకాలను క్రైస్తవులు ద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కులం సర్టిఫికెట్ జారీలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. క్రిస్టియన్ సంఘాలు కమ్యూనిటీ హాళ్లు, చర్చిలు నిర్మించుకునేందుకు చేసుకుంటున్న దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. క్రిస్టియన్ స్మశాన వాటికలు సంబంధించిన భూమి కేటాయింపులను వేగవంతం చేయాలనీ అన్నారు. విద్యా ఉపాధి రంగంలో క్రిష్టియన్లు రాణించాలని తెలిపారు. క్రిస్టియన్స్ అందరూ ఐకమత్యంతో మెలగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమలను సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలను అర్హులైన మైనారిటీల కుటుంబాలకు అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ, ఇన్చార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వర్లు పాస్టర్లు, క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీ జిల్లా పరిషత్ పాఠశాలలో కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ ప్రముఖ కవి, కరీంనగర్ వాస్తవ్యులు అన్నవరం దేవేందర్, జైపాల్ రెడ్డిలను సన్మానించడం జరిగింది. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు రవిని సన్మానించడం జరిగింది.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఎస్జిఎఫ్ మండల స్థాయి క్రీడల పోటీలు ఘనంగా ప్రారంభం

**సూర్య కరీంనగర్**



అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ మండల స్థాయి పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా హాజరైన తుమ్మ ఆనందం, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వంతో పాటు విజయపథంలో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకు క్రీడలలో శిక్షణ, సదుపాయాలు కల్పించడంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు చేస్తున్న ప్రోత్సాహం ఎనలేనిదని వారు అభిప్రాయపడ్డారు. ప్రారంభానికి ముందు అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీల్లో విజయం సాధించిన వారు జిల్లా స్థాయిలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెట జిల్లా అధ్యక్షులు శ్రీబాబు శ్రీనివాస్, గిన్నె శ్రీనివాస్, శ్రీనివాస్, ఈ. హరీష్, బి. వేణుగోపాల్, పలు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా హైదరాబాద్‌లో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ నరేందర్ రెడ్డితో మాట్లాడుతూ ఈ నెల 15 వ తేదీన కామారెడ్డిలో జరిగే బహిరంగ సభకు కరీంనగర్ నుండి భారీగా తరలి రావాలని చెప్పారని అన్నారు. కరీంనగర్‌లో నాయకులంతా ఒక్క తాటిపై పనిచేయాలని కార్యకర్తలలో కన్ఫ్యూజ్ క్రియేట్ చేయవద్దని ఎవ్వరికి వారు టికెట్లు మీకే ఇస్తాం అని ఇష్టానుసారంగా ప్రకటించవద్దని ఆవ్యవహారమంతా అధిష్టానం చూసుకుంటుందని చెప్పారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థులకు అభినందన

**సూర్య జమ్మికుంట**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విద్యార్థులు ఎండి రెహమాన్ ఎం డి అరాఫత్ కె అనిత లను ప్రిన్సిపాల్ బి రమేష్ అభినందించారు. వారికి మోడల్స్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు డ్రగ్స్ కు బానిస కావద్దని వారు తీసిన షార్ట్ ఫిలిమ్ కు విశేష స్పందన వచ్చిందన్నారు. సే నో టు డ్రగ్స్ ప్రోగ్రాంలలో భాగమైనందుకు విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ సి. రాజకుమార్, సభ్యులు డా. రవి, ఎల్. రవీందర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఆర్వో ప్లాంట్ అందజేత

**సూర్య వీణవంక**



వీణవంక మండలం చల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆర్వో ప్లాంట్ ను మంగళవారం లయన్స్ క్లబ్ కాలేశ్వరి కరీంనగర్ వారు అందజేశారు. విద్యార్థులకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ ను అందించాలనే ఉద్దేశంతో కరీంనగర్ లయన్స్ క్లబ్ కాళేశ్వరి సెక్రటరి గర్రెపల్లి రాణి పాఠశాలకు 100 లీటర్ల కెపాసిటీ గల ఆర్వో ప్లాంట్ ను అందించడం జరిగిందని వారు అన్నారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ గవర్నర్ సింహరాజు, కోదండ రామయ్య, లయన్స్ క్లబ్ ప్రతినిధులు బూర్ల అనురాధ, సరిత, డాక్టర్ సౌమ్య, కొండూరి రాధిక లు పాల్గొనగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి సేవకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అట్టడుగు ప్రజల సంక్షేమంకై ప్రజా ప్రభుత్వం కృషి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - కుల సంఘ భవనాలకు ప్రొసీడింగ్ పత్రాలు మంజూరు

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో 9,10,11,12 వార్డుల్లో పలు కుల సంఘ భవనాల నిర్మాణానికి మంజూరు కాబడిన ప్రొసీడింగ్ పత్రాలు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వేములవాడ పట్టణంలో పలు కుల భవనాలు నిర్మాణం కోసం పెద్ద ఎత్తున నిధులు అందజేస్తున్నాం అన్నారు. ఇప్పటి వరకు 43 కుల సంఘాలకు 2 కోటి 50 లక్షల నిధులు మాంజరు చేసి మంజూరు పత్రలను వారికి అందజేసాం అన్నారు. కుల సంఘాలలో పలు సమావేశాలు,పండుగలు చేసుకునే అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం పేద అట్టడుగు ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు. పట్టణంలో ఇల్లు లేని వారికి మొదటిసారి 400 పై చిలుక ఇల్లు ఇచ్చాం అన్నారు.వాటిలో సుమారు 300 ఇల్లు బేస్మెంట్ లెవల్ దాటి నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. అడుగు స్థలం లేని వారికి కూడా ఇళ్ళు మంజూరు చేస్తాంఅన్నారు.గత ప్రభుత్వం అభివృద్ధిని కేవలం రంగురంగుల బ్రోచర్లలో



వీడియోలలో చూపెట్టార న్నారు.కానీ ప్రజా ప్రభుత్వం అభివృద్ధిని క్షేత్రస్థాయిలో చేసి చూపెడుతుందని, ఇప్పటికే వేములవాడ దేవాలయ అభివృద్ధి, రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం అయ్యాయన్నారు.గతంలో మీరు మూడవ బ్రిడ్జి లేకున్నా ఉన్నట్లు చూపెట్టారని, ములవాగులో,గుడి చెరువులో మురికి నీరు కలవకుండ చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.గత ప్రభుత్వం ఇవ్వన్నీ ఎందుకు చేయలేదని, కొందరు వచ్చి ఎదో ఎదో మాట్లాడుతున్నారన్నారు.వాళ్లెం మాట్లాడుతు న్నారో, ఏం జరుగుతుందో కనీసం తెలుసు కోకుండా మాట్లాడుతున్నారో వారికే తెలియాల న్నారు.ప్రజలే వారికి సమాధానం చెప్తారని, వేములవాడ పట్టణంలో జరిగే అభివృద్ధి కనిపిస్తలేదా అని ప్రశ్నించారు.అభివృద్ధి కళ్ళకు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న ఒకరిద్దరికి కనిపించ డం లేదని, మల్రెపల్లి రిజర్వాయర్ కలికోట సూరమ్మ రిజర్వాయర్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, తట్టెడు మట్టి తీశారా అన్నవారు వెళ్లి చూడాలన్నారు. కొందరు పొంతన లేకుండా నోటికి ఇది వస్తే అదే మాట్లాడుతున్నారన్నారు. గ్రామాల్లో పట్టణాల్లో ప్రజల కనీస మౌలిక వసతుల కోసం నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నాం అన్నారు.52 ఏళ్లుగా ఎదురుచూసిన రోడ్డు వెడల్పు పనులు ప్రారంభమయ్యాయన్నారు.పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నాం అన్నారు.పట్టణంలో జరిగే అభివృద్ధి చూసి మా పరిస్థితి ఏంటని కొందరు ఆందోళన చెందుతు న్నారని, మంచి చేసే వారికి మద్దతు ఇవ్వాల న్నారు. ప్రజల దగ్గరికి ప్రభుత్వం వస్తుందని, వేములవాడ దేవస్థానికి 33/ 11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు కావడం జరిగింద న్నారు.వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 11 33/ 11 కేవీ సబ్ స్టేషన్ లు, ఒక 132/32 కేవీ,220కెవి సబ్ స్టేషన్ మంజూరు చేసాం అన్నారు.రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మీ ఆశీర్వాదం అందించాలన్నారు.

# మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా వృద్ధి చెందాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**సూర్య, తంగళ్లపల్లి**

ఇందిరా మహిళా శక్తి కింద తంగళ్ళపల్లి మండలం కేంద్రంలో తేజశ్రీ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాల దుకాణాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు,డైరీ యూనిట్,కోడి పిల్లల పెంపకం,ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్,ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు.త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు,సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు.ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు.మహిళా సంఘాల సభ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వ రులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, మునిగల రాజు, మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము, చుక్క రాజశేఖర్,గుగ్గిల భరత్ గౌడ్,స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రజాకవి, పద్మవిభూషణ్ గ్రహీత కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాళోజి చేసిన కృషిని, నిజాంకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటాలను కొనియాడారు. ఆయన గొప్ప ప్రజాకవి మాత్రమే కాకుండా, ప్రజల పక్షాన నిలబడిన ఒక ఉద్యమకారుడని అన్నారు. కాళోజీ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 9ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డీసీపీలు వెంకటరమణ,భీం రావు, రిజర్వ్



ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్ (అడ్మిన్), శ్రీధర్ రెడ్డి (వెల్ఫేర్) తో పాటు మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆన్లైన్ ద్వారా ప్రత్యేక బోధన

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం -

**సూర్య, బోయినపల్లి.**

విద్యార్థులు విద్యతో భవిష్యత్తు మీ చేతిలోనే ఉందని తల్లిదండ్రుల ఆశ యాలను నెరవేరుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.బోయినపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఆన్ అకాడమీ క్లాసులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8వ తరగతి నుండి పదో తరగతి వరకు ఫౌండేషన్ కోర్సులు భాగంగా ఆన్లైన్ క్లాసులు నిర్వహి ంచబడుతున్నాయని అలాగే ఎంపీసీ వారికి ఐఐటి లో జేఈ మెయిన్స్ అడ్వాన్స్ క్లాసులు నిర్వహిస్తారని బైపిసి వారికి నీటి తరగతులు నిర్వహి స్తున్నట్లు తెలిపారు విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని అందుపుచ్చుకొని భవి ష్యత్తులో రాణించి తల్లిదండ్రులు ఆశయాలు నెరవేర్చాలని అన్నారు అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా పాఠశాలలో కావాల్సిన మౌలిక వసతులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకోగా తర్వాత గదులలో ఫ్యాన్స్ లేవని తెలుపగానే రెండు రోజుల్లో బిగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, పాఠశాల ప్రిన్సిపల్ రఘునాథ్ ,ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, తదితరులు ఉన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులో అవకతవకలు

## - పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

## - కారోబార్ విధుల నుండి తొలగింపు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా భీమారం మండలం ఈదుల లింగంపేట పంచాయతీ కార్యదర్శి పుష్పలతను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.అదేవిధంగా కారోబార్ రాజేష్ ను విధుల నుండి తొలగించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు బిల్లుల చెల్లిం పులో అవకతవకలు జరిగినట్లు టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి ఈ మేరకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు.

# రాజీమార్గమే రాజ మార్గం

## - జాతీయ మెగా లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోండి.

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

**సూర్య, జగిత్యాల**



సెప్టెంబరు 13న జాతీయ మెగా లోక్ అదాలత్ జరగనున్నట్లు, రాజీ పడ దగిన కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని జిల్లా ఎస్పీ సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని ,డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

# భావి భారత నిర్మాణంలో విద్యార్థులే కీలకం

## - రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.నగేష్

## - ఇల్లంతకుంట హైస్కూల్, గాలిపల్లి బిసి హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**సూర్య, ఇల్లంతకుంట**

భావి భారత నిర్మాణంలో విద్యార్థులలే కీలకమని, వారి ఉజ్వల భవిష్యత్తుకు రెట్టింపు ఉత్సాహం తో ఉపాధ్యాయులు కృషి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ జి. నగేష్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, గాలిపల్లిలోని బీసీ బాలుర హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల పనితీరుతో పాటు మధ్యాహ్న భోజన నిర్వాహకులతో సంభాషించి అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకుని అభినందించారు. సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులు, ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటు చేసుకున్న మౌలిక వసతులు కల్పనతో పాటుగా పాఠశాలలోని పదో



తరగతి విద్యార్థిని విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. రాబోయే కాలంలో పబ్లిక్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడానికి మరింత కష్టపడుతూ ఉపాధ్యాయులను సంపూర్ణంగా వినియోగించుకోవాలని విద్యార్థులను కోరారు.గాలిపల్లి బీసీ బాలుర హాస్టల్ లో రిజిస్టర్స్, కిచెన్ లో వున్న వంటలు, పాత్రలను, వంట సామాగ్రిని, బియ్యంను క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్టలవిద్యార్థులకు సమయం ప్రకారం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించేలా చూడాలని సూచించారు. సీజనల్ వ్యాదులపట్ల అప్రమత్తంగా వుండేలా ప్రతి విద్యార్థిపై శ్రద్ధ పెట్టాలన్నారు.హాస్టల్ లోని పలు విషయాలపై అధికారులపై పెదవి విరిశారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ఎమ్. ప్రేమలత, సీనియర్ ఉపాధ్యాయులు వి. మహేష్ చంద్ర, రమణారెడ్డి, మధుసూదన్ రావు, లత, సునీత, సరిత, ఫయాజ్ మహమ్మద్,సుజాత దేవిలు పాల్గొన్నారు.

## ప్రజల జీవన స్థితిగతులపై గణాంక శాఖ సర్వే

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లిలో మంగళవారం ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వేను జాతీయ గణాంక శాఖ జిల్లా అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాతీయ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ఉద్యోగులు కలిసి 12 కుటుంబాల జీవన స్థితిగతులపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎంపిక చేసిన పట్టణాలు, గ్రామాలలో ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వే జరిపినట్లు ఆయన తెలిపారు. సర్వేలో భాగంగా హుజురాబాద్ పట్టణంలో 12 కుటుంబాల గురించి సర్వే ప్రారంభించామని అన్నారు. తొలుత సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ప్రత్యేక ట్యాబ్ ద్వారా 12 కుటుంబాలను ఎంపిక చేస్తామన్నారు. ఈ సర్వేలో కుటుంబ యజమాని పేరు, సభ్యుల వివరాలు, విద్యార్హతలు, వృత్తి, విద్య కోర్సులు, స్వయం ఉపాధి తదితర అంశాలు నమోదు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ తహశీల్దార్ కే. కనుకయ్య, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య లను కలిసి సర్వేకు సంబంధించినటువంటి కర పత్రాలను ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ఎంపిఎస్ఓ జ్యోతి, రమణా రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మికుంట మార్కెట్లో కొత్త పత్తి కి ముహూర్తం

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట పత్తి మార్కెట్ కు మంగళవారం కొత్త పత్తి విక్రయానికి రాగా పాలకవర్గం అధికారులు ముహూర్తం చేశారు ఇల్లంతకుంట గ్రామాని చెందిన రైతు దంసాని స్వామి 2 బస్తాల కొత్తపత్తిని రాము ఎంటర్ ప్రైజెస్ అడ్తికి విక్రయానికి తీసుకురాగా పత్తి బస్తాలకు మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ముహూర్తం చేసి కొబ్బరి కాయలు కొట్టి రైతుకు ఆత్మీయ సన్మానం జరిపారు క్వింటాళ్ళ రూ. 5,021ధర నిర్ణయించగా దీప్తి కాటన్ వారు ఖరీదు చేసారు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని నేరుగా మార్కెట్ యార్డుకు వచ్చి అమ్ముకొని మంచి ధరలు పొందాలని గ్రామాల్లో దళారులను నమ్మి మోసపోకుండా మార్కెట్ యార్డుకు వచ్చి అధిక ధరకు అమ్ముకోవాలని సూచించారు.ఈ కార్యక్రమములో మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా మార్కెట్ కమిటి గౌరవ సభ్యులు దీక్షిత్, సూర్య, శ్రీపతి రెడ్డి, సదానందం, శ్రీనివాస్, సునీల్, రాజేశ్వర్ రావు, తిరుపతి అడ్డి హమాలి, దాడువైల సంఘం అధ్యక్షులు ఎరబెల్లి రాజేశ్వర్ రావు మార్కెట్ సిబ్బంది, అడ్తి దారులు, గుమాస్తాలు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.






## కలంతో ప్రజలను చైతన్యపరిచిన కాళోజి

**సూర్య, జమ్మికుంట**

స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 1914 సెప్టెంబర్ 9 న జన్మించిన కాళోజీ నారాయణ రావు ఆయన జీవితం కలంతో తెలుగు యాస, తెలుగు భాష మీద ఎన్నో రచనలు చేసి స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమంలో రచనలతో ప్రజలను చైతన్య పరిచారన్నారు. ఆయన 1992 లో పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న రెండోవ వ్యక్తిగా పేరు పొందారని, 2002 నవంబర్ 13 న పరమ పదించారని, ఆయనను గుర్తు చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని తెలుగు భాష దినోత్సవంగా నిర్వహించాలన్నారు. మన మాతృభాష తెలుగు భాష గురించి ఎన్ని రచనలు చేసి, ప్రజలను ఉత్తేజ పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, టిపోబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందంలతో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎం సూర్య గర్ ముక్తి బిజిలి యోజనపై ఇంజనీర్లకు శిక్షణా తరగతులు ప్రారంభం

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ సర్కిల్ సమావేశ మందిరంలో నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (బెంగళూరు) ఆధ్వర్యంలో TGNPDCL కరీంనగర్ సర్కిల్‌లోని ADEs, AEs, సబ్ ఇంజనీర్లతో సహా 40 మంది ఇంజనీర్లకు "పీఎం సూర్య గర్ ముక్తి బిజిలి యోజన"పై రెండు రోజుల శిక్షణా తరగతులు, అవగాహన కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి SE ఆపరేషన్ సర్కిల్ రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షకులుగా రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, రిటైర్డ్ SE నరేంద్రకుమార్, NPTI బెంగళూరు డిప్యూటీ డైరెక్టర్ బి.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. DEs కె.ఉపేందర్, జంపాల రాజ్యం, ఎం.తిరుపతి, ఏడిలు శ్రీనివాస్, లావణ్య, AEలు,ఇతర ఇంజనీర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు.



## మంత్రి అడ్లూరిని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

**- అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి.**

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ వెనకబడిన ప్రజలు నివాస ప్రాంతాల అభివృద్ధి కి కావాల్సినన్ని నిధులని మంజూరు చేయాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ రాష్ట్ర మంత్రిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందించారు.మంగళవారం హైదరాబాద్లోని మంత్రి చాంబర్లో మంత్రిని కలిసిన ఎమ్మెల్యే రోడ్లు, సంఘ భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని,ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకులాల కు,ఎస్సీ, ఎస్టీ తాండాల పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

మధ్య మానేరు ప్రాజెక్టు ముంపు గ్రామాలు కొదురుపాక, వరదవెల్లి, నిరోజుపల్లి గ్రామాల నిర్వాసితుల నుంచి ఇందిరమ్మ ఇండ్ల పట్టాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బోయిన్పల్లి మండలం కొదురుపాక, వరదవెల్లి, నిరోజుపల్లి గ్రామాల నిర్వాసితులు ఎవరైతే ఆర్ %ఆర్ ఆర్ పట్టా ధ్రువీకరణ పత్రం పొంది ఉన్నారో వారు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో తేదీ 10 సెప్టెంబర్ 2025 మరియు 11 సెప్టెంబర్ 2025 రెండు రోజులలో గ్రామసభల ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం కేంద్రంలోని గోపగోని బాబు (43) అను వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక గడ్డిమందు త్రాగిన క్రమంలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినారు. ఆర్థిక ఇబ్బందులతో 06.09.25 శనివారం రోజున అతని పొలం వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.దానిని గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్ఎండి కాలనీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా తెలంగాణ భాష దినోత్సవం

**- కాళోజి జయంతి వేడుకలు**

**సూర్య, కరీంనగర్**



వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో ఏసీ కళాశాలలో తెలంగాణ భాష దినోత్సవం, కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా.అశ్విని తానాజీ వకాడే, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి, జిల్లా క్వాలిటీ కో-ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రముఖ కవి కెప్టెన్ డా.మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కాళోజి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం ఆయన తెలంగాణ ఉద్యమం, సాహిత్యానికి చేసిన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా ఉత్తమ తెలుగు ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జానపద గేయాలు, కవితలు ప్రదర్శించగా, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాహిత్య పురస్కారం అందుకున్న తోట నిర్మలరాణికి సన్మానం

**సూర్య, కరీంనగర్**




కరీంనగర్ సర్కిల్ సమావేశ మందిరంలో మంగళవారం రోజు 'తత్వ కవి ఉదారి నాగదాసు స్మారక సాహిత్య పురస్కారం 2025' అందుకున్న కవయిత్రి తోట నిర్మలరాణిని ఘనంగా సన్మానించారు.ఆదిలాబాద్‌లో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకున్న నిర్మలరాణిని ఎస్ఈ మేక రమేష్ బాబు, డిఈలు కె.ఉపేందర్, జె.రాజం, ఎం.తిరుపతి, లావణ్య, శ్రీనివాస్, పి.ఓ చంద్రయ్య, అంజయ్య శాలువాలు కప్పి సన్మానం చేసి అభినందించారు.

# ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

## - గంజి స్వరాజ్ బాబు

**సూర్య కరీంనగర్**



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అశోక్‌నగర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కరీంనగర్ అవొప ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ పురస్కారాల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అవొప ముఖ్య సలహాదారు గంజి స్వరాజ్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని, వారికి లభించే సంతృప్తి మరే వృత్తి ఇవ్వలేదని అన్నారు.అవొప జిల్లా అధ్యక్షుడు నలుమాసు సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, వొకేషనల్ తదితర విభాగాల నుంచి 34 మంది ఉపాధ్యాయులను మమెంటో, పట్టువస్త్రాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అవొప రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ నారాయణ, పి.వి. రామకృష్ణ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కన్న కృష్ణ, జిల్లా అవొప అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, కాచం రాజేశ్వర్, బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి అధ్యక్షులు రాచమల్ల ప్రసాద్, కట్కూరి సుధాకర్, వల్లాల సత్యనారాయణ, కట్కూరి చంద్రశేఖర్, అవార్డ్స్ కమిటీ కన్వీనర్ నలుమాసు చంద్రశేఖర్, ముత్యాల సతీష్ కుమార్, గజవాడ శ్రీనివాస్, ఐత యోగేంద్ర ప్రసాద్, విశ్వనాథం రమేష్, గోగుల రాములు, సముద్రాల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. సుమారు 300 మంది ఈ వేడుకలో పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ సర్కిల్ కార్యాలయ ఆవం ఇలో శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్ర మానికి పర్యవేక్షక ఇంజనీరు మేక రమేష్ బాబు కాలోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఎస్ఈ మాట్లాడుతూ మహనీయులను ఆదర్శంగా తీసుకొని మనం చేస్తున్న పనిని అంకితభావంతో నీతి నిజాయితీగా పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో డిఈలు కే ఉపేందర్ జంపాల రాజ రాజేంద్రప్రసాద్ అరవిందు లక్ష్మణ్ ఏడీలు నాయిని అంజయ్య, పిఓ బండారి చంద్రయ్య, సునీత, సత్యనారాయణ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

**సూర్య కరీంనగర్**

స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎ.నిర్మల ఆధ్వర్యంలో పద్మవిభూషన్ కాళోజి నారా యణ రావు జయంతిని పుంస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. వెంకటరాజిరెడ్డి NSS PO,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖార్ఖానా గడ్డ బడిలో కాళోజీ జయంతి

**సూర్య కరీంనగర్**

తెలంగాణ భాషా దినోత్సవం కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా స్థానిక ఖార్ఖానా గడ్డ ఉన్నత పాఠశాలలో ఈ రోజు తెలుగు ఉపాధ్యాయులు నంది శ్రీనివాస్, చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు సిద్ధిఖీ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో ఇటీవల కాళోజీ పురస్కారం జాషువా పురస్కారం స్వీకరించిన ఈ సందర్భంగా విద్యార్థులు ఇద్దరు కవులతో ఇరవై కి పైగా ప్రశ్నలతో ముఖాముఖి నిర్వహించారు. వారి ప్రశ్నలకు జవాబులు చెబుతూ కొత్త అనిల్ కుమార్ "కాళోజీ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఇలా ప్రశించడం ద్వారా పిల్లల ఆలోచనా శక్తి పెరగడమే కాకుండా కొత్త అంశాలు నేర్చుకుంటరని ' అన్నారు. గజేందర్ రెడ్డి మాట్లాడుతూ " జాషువా అసమానతను జయించి సమసమాజ నిర్మాణం కోసం గొప్పసాహిత్యాన్ని అందించాడని.బడిలో మంచి సాహితీ వాతావరణం ఉందని' పిల్లల్లో ప్రశ్నించే తత్వం, సృజనా శక్తిని పెంచిన ఉపాధ్యాయుల సమిష్టి కృషిని అభినందించి బడిలోని గ్రంథాలయానికి పుస్తకాలు అందించారు ఈ కార్యక్రమంలో సంగోజు సత్యనారాయణ చారి, కూర రమేశ్, ఉదయ శ్రీ,అంజలి,శైలజ తదితరులు పాల్గొన్నారు.



## తేజస్ అకాడమీ విద్యార్థికి రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలో ప్రథమ స్థానం

**సూర్య కరీంనగర్**



నిర్మల్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన 6వ తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025(సబ్ జూనియర్, జూనియర్ – బాలురు, బాలికల విభాగాల్లో) పోటీల్లో తేజస్ డిఫెన్స్ అకాడమీకి చెందిన నిజామాబాద్ జిల్లా విద్యార్థి ఎన్. తేజస్, లెగ్ బ్యాలెన్స్ ఇండివిజువల్ విభాగంలో మొదటి స్థానం సాధించి గర్వకారణంగా నిలిచాడు.ఈ సందర్భంగా తేజస్ అకాడమీ డైరెక్టర్ సి . హెచ్ . సతీష్ రావు విద్యార్థిని అభినందిస్తూ, యోగాసన క్రీడల్లో ఈ విజయాన్ని ప్రోత్సహంగా తీసుకొని మరిన్ని అత్యున్నత స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.తాజా విజయం అకాడమీ శిక్షణా ప్రమాణాలకు, విద్యార్థుల కృషికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## జీఎస్టీ రెండు స్లాబ్ విధానం

### - మోడీ ప్రభుత్వానికి బీజేపీ సంబరాలు

**సూర్య కరీంనగర్**



ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ నాలుగు స్లాబ్‌ల విధానాన్ని సరళీకరించి రెండు స్లాబ్‌లకు తగ్గించడం పట్ల కరీంనగర్ బీజేపీ శ్రేణులు మంగళవారం తెలంగాణ చౌక్‌లో సంబరాలు జరిపారు. మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ, 28% ఉన్న జీఎస్టీని 18%కి, 12% ఉన్నదాన్ని 5%కి తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలు, రైతులు, నిర్మాణ రంగం, ఔషధాల వినియోగదారులకు ఊరట లభించిందని తెలిపారు. ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వం నరేంద్రమోడీదేనని అన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**

డా.బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్, కరీంనగర్ ఆవరణలోని సమావేశ మందిరములో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ ఉద్యమకారులు, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ నారాయణ రావు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడం జరిగింది.ఈ సందర్భంగా కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్, ఎస్. భూపతి రెడ్డి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ), కరీంనగర్ రీజియన్, కె. యుగంధర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారి కార్యదర్శి, ఎ. శంకరయ్య, అకౌంట్స్ ఆఫీసర్, కరీంనగర్ రీజియన్, జి సత్యనారాయణ పర్సనల్ ఆఫీసర్, కరీంనగర్ రీజియన్ కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమములో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయము, రీజనల్ మేనేజర్ కార్యాలయములకు చెందిన సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.





## తెలంగాణ భాష అస్తిత్వ స్ఫూర్తి మన కాళోజీ


**సూర్య కరీంనగర్**

శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల (స్వ) కరీంనగర్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో నేడు తెలంగాణ భాషా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా వ్యవహరించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య కలువకుంట రామకృష్ణ తెలుగు విభాగాన్ని అభినందిస్తూ, విద్యార్థులను ఉద్దేశించి తెలంగాణ భాష గొప్పతనాన్ని గురించి వివరించారు. తెలంగాణ భాష అస్తిత్వానికి ప్రతీక , స్ఫూర్తి మన కాళోజీ నారాయణరావని, వారి జయంతిని తెలంగాణ రాష్ట్రం తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం చాలా ఔచిత్యవంతంగా ఉందని కొనియాడారు. తెలుగు విభాగ అధ్యక్షులు డా. బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ మన భాష మన జీవనాడి అని, విద్యార్థులు ఇక నుండి ఎక్కడ ఏది రాసినా, ఏది మాట్లాడిన గర్వంగా తెలంగాణ భాషలోనే నిర్భయంగా వ్యక్తీకరించాలని తెలిపారు. కళాశాల ఐక్యుఏసి కోఆర్డినేటర్ డా. హర్ జ్యోత్ కౌర్ మాట్లాడుతూ తెలంగాణ భాష నేడు చలనచిత్రాలలో ఎంత సుందరంగా వాడుతున్నారో తెలిపారు. తెలుగు విభాగ అధ్యాపకులు బూర్ల వేంకటేశ్వర్లు, డా. ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాళోజి భాషా ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మెట్టు వేంకటేశ్వర్లు, డా. పి. చైతన్య, డా. పి. అనిల్, పి.శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ యాస, భాషను ఎలుగెత్తి చాటిన కాళోజీ

### - మాజీ మేయర్ వై.సునీల్ రావు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ యాస, భాషను తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజాకవి, పద్మవిభూషన్.. కాళోజి నారాయణరావు అని బీజేపీ నాయకులు– మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి పురష్కరించుకొని కరీంనగర్ రేకుర్తిలోని కాళోజీనగర్ మెయిన్ రోడ్డు చౌరస్తాలో కాళోజీ నారాయణరావు విగ్రహానికి... మాజీ కార్పొరేటర్లు సుధగోని మాధవి–కృష్ణగౌడ్, కోటగిరి భూమగౌడ్, తదితరులతో కలిసి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ... తెలంగాణ యాస, భాషను తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజాకవి కాళోజి నారాయణ రావు అని, నేటితరాలకు ఆదర్శ ప్రియుడని తెలిపారు. పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అని నినాదించిన.. ప్రజాకవి కాళోజి జీవితం అంతా తెలంగాణ భాష సాహితి సేవ దిశగా సాగిందని కొనియాడారు. కాళోజీ పుట్టినరోజైన సెప్టెంబరు 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో కాళోజీ నగర్ వాసులు, గౌడ సంఘం నాయకులు, ఎంజీ కార్ షోరూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 పునఃపరీక్షపై హైకోర్టు తీర్పు నిరుద్యోగ యువతకు న్యాయం

### - డా. బండారి రాజ్‌కుమార్

**సూర్య కరీంనగర్**



గ్రూప్–1 పునఃపరీక్షకు హైకోర్టు అనుమతినిచ్చిన తీర్పును స్వాగతిస్తున్నానని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా. బండారి రాజ్‌కుమార్ తెలిపారు. ఇది నిరుద్యోగ యువత దీర్ఘకాల పోరాటానికి న్యాయం చేసిన చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు.2023%–%24లో రెండు సార్లు పరీక్షలు రద్దవ్వడం వల్ల నష్టపోయిన లక్షలాది అభ్యర్థులకు ఈ తీర్పుతో కొత్త అవకాశం లభిస్తుందని అన్నారు. పారదర్శక పరీక్షల ద్వారానే మెరిట్ ఆధారిత నియామకాలు జరిగి నిరుద్యోగ సమస్యకు ఉపశమనం లభిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# రైతు వేదికల కేంద్రంగా యూరియా పంపిణీ

## - ఏవో కిరణ్మయి

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్న గ్రామాలు మినహా మిగతా గ్రామాలకు రైతు వేదికలు కేంద్రంగా యూరియా, ఎరువుల పంపిణీ ఇకనుండి జరగనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి తెలిపారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ సొసైటీలకు మాత్రమే యూరియా ఉచిత రవాణా ఉన్నందున ఇక మీదట డిసిఎంఎస్ సెంటర్లకు యూరియా కేటాయింపు జరగదని, రైతుల సౌకర్యార్థం రైతు వేదికలలో యూరియా పంపిణీ ఏఈఓ ల ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలిపారు.



మాదాపూర్ రైతు వేదిక లో హనుమాజిపల్లి, గోపాలపూర్, మాదాపూర్ గ్రామ రైతులు, కాసింపేట రైతు వేదికలో మైలారం, సాంబయ్య పల్లి, పారువెల్ల, కాసింపేట రైతులు మాత్రమే ఎరువులు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గన్నేరువరం లో యస్వాడ, చొక్కారావు పల్లి, చాకలి వానిపల్లి, గన్నేరువరం రైతులు ఎరువులు తీసుకోవాలి. జంగపల్లి సొసైటీలో గునుకుల కొండాపూర్, గుండ్లపల్లి, చీమలకుంటపల్లి, పీచుపల్లి, జంగపల్లి గ్రామాల రైతులు ఎరువులు తీసుకోవాలని సూచించారు. ఇక మీదట వేరే గ్రామాల రైతులు సొసైటీల వద్ద ఎరువుల కోసం వేచి చూడకుండా రైతు వేదికల్లో తీసుకోవాలని అన్నారు. రైతు వేదికల్లోకి స్టాకు రాగానే ఏఈఓ లు రైతులకు టోకెన్లు ఇచ్చి ఎరువులు పంపనీ చేస్తారని తెలిపారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని అయోధ్య గ్రామ రైతులు యూరియా ఎరువులు అందజేయాలని కోరుతూ రాయికల్ జగిత్యాల రహదారిపై బైఠాయించి ఆందో ళన చేపట్టారు. పంటలు ఎదిగే సమయంలో రైతులకు సరిపడ యూరియాను ప్రభుత్వం అందజేయక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి వ్యతి రేఖంగా నినాదాలు చేశారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టడంతో వాహనాలు నిలిచి పోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.విషయం తెలుసుకున్న రాయి కల్ ఎస్సై సుధీర్ రావు రైతుల వద్దకు వచ్చి ఆందోళన విరమించే ందుకు ప్రయత్నించిన,్రైతులు వినకపోవడంతో మండల వ్యవసాయ అధికారి వచ్చేవరకు బిస్మించుకొని రైతులు ఆందోళన చేపట్టారు. బుధ వారం వరకు రైతులకు ఖచ్చితంగా యూరియా అందిస్తామని తెలపడంతో రైతులు ఆందోళన విరమించారు.

## సీనియర్ సిటిజెన్ల సంక్షేమానికి కమిషన్ వేయాలి.

### - సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రాష్ట్ర జనాభాలో 25 శాతం ఉన్న సీనియర్ సిటిజెన్ల సంక్షేమం కోసం కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. మంగళవారం సంఘ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్లకూ కమిషన్ వేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వి.ప్రకాష్ రావు, ఉపాధ్యక్షుడు హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్ ,దిండిగాల విఠల్,ఆశోక్ రావు,పబ్బా శివానందం,గంగం జలజ పాల్గొన్నారు.

## ఫోటో, వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ కార్య వర్గం

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల ఫోటో,వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిం చారు. మండల అధ్యక్షునిగా ముంజంపల్లి శ్రావణ్,ప్రధాన కార్యదర్శిగా వాకిటి సంతోష్ కుమార్,కోశాధికారిగా కొంక శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా ముంజంపల్లి మహేందర్ ల ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడి గా కోరుకంటి వెంకటేశ్వరరావు,జిల్లా గౌరవ సలహాదారుడు కట్ల తిరుపతి,జిల్లా ఉపాధ్యక్షులు భూసారపు విజయకుమార్ గౌడ్ తో పాటు వివిధ గ్రామాల ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 30 ఏళ్ళు అనుబవం ఉన్న ఫోటో గ్రాఫర్ల కు సన్మానం చేశారు.

## మందుల కంపెనీ యజమానికి ఒక వారం జైలు శిక్ష లేదా రూ. 40,000/- జరిమానా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కళింగ హెల్త్ కేర్ అనే కంపెనీ యజమాని వివేక్ కుమార్ కి వారం రోజుల జైలు శిక్ష లేదా రూ 40,000 జరిమానా విధిస్తూ జగిత్యాల మొదటి అదనపు న్యాయమూర్తి శ్రీనిజ మంగళవారం తీర్పు చెప్పినట్టు జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వి.ఉపేందర్ తెలిపారు. 2024 జులై నెలలో మాక్సికాం సివి అనే మందు శాంపుల్ తీసి టెస్టింగ్ నిమిత్తం హైదరాబాద్ ల్యాబ్ కు పంపించగా ఆ మెడిసిన్ నాణ్యత లేనిదిగా ల్యాబ్ నుంచి రిపోర్టు వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందని వివరించారు. ఈ కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి కంపెనీ యజమానికి 40,000 జరిమానా లేదా ఒక వారం జైలు శిక్ష విధించినట్లు జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## పోలీస్ బందోబస్తు మధ్య యూరియా పంపిణీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని సింగిల్ విండో కార్యాలయం వద్ద యూరియా కోసం భారీ సంఖ్యలో తెల్లవారుజాము నుండే పురుష, స్త్రీ రైతులు వేచి ఉండడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు, హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవిల సమక్షంలో అధికారులు రైతులకు ఒక బస్తా చొప్పున అందించారు. తెల్లవారుజాము నుండి రైతులు సింగిల్ విండో కార్యాలయం వద్ద భారీగా గుమిగూడారు. చెప్పులతో లైన్ గా కొద్దిసేపు ఉంచారు. రైతులు భారీగా యూరియా కోసం వచ్చారన్న సమాచారం మేరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. లారీ యూరియా లోడు రాగానే 780 బస్తాలను ఒక్కొక్కరికి పంపిణీ చేశారు. మిగతా వారు నిరాశగా వెళ్ళిపోయారు. ఒక్క బస్తా యూరియా కోసం రోజుల తరబడి సింగిల్ విండోల చుట్టూ తిరగడం అవుతుందని, వ్యవసాయ పనులు పక్కన పెట్టడంతో ఇబ్బంది జరుగుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా రైతులకు కూడా యూరియా అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## కొండూరు"కు రైతుల సన్మానం

**సూర్య గంభీరావుపేట**



న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావుకు సోమవారం సింగిల్ విండో కార్యాలయంలో రైతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల కేంద్రం లోని పెద్ద కాలువ, ముస్తఫా నగర్ పొన్నాలపల్లి లోని చింతలచెరువు నమాజ్ చెరువు మజీద్ చెరువులు కాలువలు చెత్తాచెదారం పిచ్చి మొక్కలు ఎపుగా పెరిగి చెరువులు నిండకుండా ఉండడంతో రైతులు సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు విషయాన్ని తెలుపగా, కేటీఆర్ సొంత ఖర్చులతో హిటాచిని సమకూర్చారు. న్యాప్స్ కాబ్ చైర్మన్ రవీందర్రావు దగ్గరుండి కాలువల శుభ్రత పనులను పర్యవేక్షించారు. కాలువలు శుభ్రం కావడంతో ఆయనను రైతులు సన్మానించారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్,నాయకులు రామాంజనేయ గౌడ్ ఎగదండి స్వామి, ఏడబోయిన రాజు గంధ్యాడపు రాజు రెడ్డి మల్ల రాజనర్సు నారాయణ ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అప్గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలలకు హెచ్ఎం పోస్టు మంజూరు చేయాలి

### - స్టేట్ టీచర్స్ యూనియన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి వరకు అప్ గ్రేడ్ కాబడి ఇంతవరకు హెచ్.ఎం. పోస్ట్ మంజూరు గాని పాఠశాలలకు వెంటనే జిహెచ్ఎం గ్రేడ్ 2 పోస్ట్ మంజూరు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్( ఎస్ టి యు)జిల్లా శాఖ ప్రభుత్వాన్ని కోరింది . ఈ మేరకు ఎస్టియు రాష్ట్ర సంఘం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారికి మంగళవారం వినతి పత్రం సమర్పించినట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి పాఠశాలలు 300 వరకు, జగిత్యాల జిల్లాలో 11 పాఠశాలలు ఉన్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపనున్నట్లు పాఠశాల విద్యా సంచాలకులు ఎస్ టి యు సంఘానికి స్పష్టమైన హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**



ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవం గా చేసి గౌరవిస్తుందని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, పలు విభాగాల అధికారులు సిబ్బంది ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.... కాళోజీ నారాయణ రావు ఎన్నో కవితలు రాసి... ప్రజలను చైతన్యపరిచి... ప్రజా కవిగా పేరు సాధించారని... ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డును ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి మహనీయులను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీస్కోవాలని... వారి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్లు ఖాధర్ మొహియుద్దీన్, వేణుమాధవ్, పలు విభాగాల అధికారులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేతన్న ల కొరకు ప్రత్యేక వైద్య శిబిరం

**సూర్య జమ్మికుంట**




జమ్మికుంట పట్టణంలోని షత్రంజి చేనేత సంఘం లో చేనేత కార్మికుల కొరకు వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం ,ఎన్ సి డి క్యాంప్ ఏర్పాటు చేసారు షత్రంజి చేనేత సంఘంలో గల 115మంది చేనేత కార్మికులకు ఆరోగ్య పరీక్షలు ఎన్ సి డి పరీక్షలు నిర్వహించారు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న చేనేత కార్మికులకు మందులు ఇవ్వడంజరిగింది. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు శిబిరాన్ని సందర్శించి చేనేత కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత సీజనల్ డిసీజెస్ మీద డ్రై డే మీద అవగాహన కల్పించారు బీపీ, షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయని తెలిపారు ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం,శుక్రవారం ఆరోగ్య ఉప కేంద్రాలలో జరుగుతుందని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారుఈ వైద్య శిబిరంలో డాక్టర్ వరుణ,డాక్టర్ మహోన్నత పటేల్,హెల్త్ ఎడ్యుకేటర్స్ మోహన్ రెడ్డి,పంజాల ప్రతాప్ గౌడ్ షత్రంజి చేనేత సంఘం అధ్యక్షుడు ఉడుత రమేష్, సూపర్వైజర్ అరుణ,ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, నరేందర్ హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు మంజుల,రజిత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారడైస్ పాఠశాలలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**





రేకుర్తిలోని స్థానిక పారడైస్ పాఠశాలలో మంగళవారం కాళోజి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ డాక్టర్ పి ఫాతిమారెడ్డి విచ్చేసి కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ భాష సౌందర్యాన్ని ప్రపంచానికి తెలిపిన భాషావేత్త కాళోజి అని తెలంగాణ భాషను, యాసను నిలబెట్టి తన జీవితాన్నిత్యాగం చేసిన గొప్ప వ్యక్తి కాళోజి అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి, ప్రిన్సిపాల్ టీ. వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవిన్యూ ఆఫీస్ లో ఘనంగా తెలంగాణ భాష దినోత్సవం

**సూర్య, చొప్పదండి**



ప్రజా కవి, తెలంగాణ వైతాళికుడు కాళోజి నారాయణ రావు జయంతి పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవం చొప్పదండి రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పి.నవీన్ కుమార్ ఆధ్వర్యంలోమంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కాళోజి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజా మనిషి అని,తన కవిత్వం లో స్వరాష్ట్రఆకాంక్షను రగిలించిన ప్రజా కవి కాళోజీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీటీ శ్రీనివాస్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మకు నిప్పు

## - రాష్ట్ర ప్రభుత్వం అసమర్ధత వల్లనే రైతులకు యూరియా కష్టాలు

## - చిగురుమామిడి బీజేపీ మండల పార్టీ ఆద్వర్యంలో రాస్తా రోకో

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆద్వర్యంలో రాస్తా రోకో నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. మండల అధ్యక్షుడు మాట్లాడుతూ సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు యూరియా కేంద్ర ప్రభుత్వం యూరియా అందించడం లేదని చేసిన ఆరోపణలను ఖండిస్తూ రాష్ట్రానికి సరిపడ యూరియా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పంపిందని దానిని రైతులకు పంపిణీ చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. మన చిగురుమామిడి మండల గత సంవత్సరం ఏప్రిల్ 1 వ తేది నుండి సెప్టెంబర్ 1వ తేది వరకు 15.33 మెట్రిక్ టన్నులు కేంద్రం నుండి పంపగా ఈ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేది నుండి సెప్టెంబర్ 8 వ తేది వరకు 17.10 మెట్రిక్ టన్నుల యూరియా చిగురుమామిడి మండలానికి కేంద్రం లోని నరేంద్ర మోడి ప్రభుత్వం పంపిందని గతేడాది వర్షాకాలం లో 2.23 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వచ్చినా దానిని పంపిణీ చేయడం లో రాష్ట్ర



ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి, అధికారుల సమన్వయ లోపం వల్లనే యూరియా కొరత ఏర్పడిందని తెలిపారని ఒకవైపు హుస్నాబాద్ శాసన సభ్యులు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రైతులు అవసరానికంటే ఎక్కువ యూరియా తీసుకొని నిల్వ పెట్టుకున్నారని మాట్లాడటం రైతులను అవమానించడమేనని వెంటనే పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు ఈ రోజు రాత్రి పగలు చెప్పులు లైన్ లో పెట్టి పరిస్థితి రావడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత వైఖరే కారణమన్నారు గత 11 సంవత్సరాలుగా రానటువంటి యూరియా కొరత ఇప్పుడే ఎందుకు వస్తుందని పరిపాల చేత కాకపోతే వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గద్దె దిగాలని లేదంటే ఇప్పటికైనా వెంటనే రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అధికారులతో సమ న్వయం చేసుకుంటూ యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యల మురళీ మనోహర్, ముంజ చంద్రయ్య, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, మధుసూదన్ రెడ్డి, జంగా శ్రీనివాస్ రెడ్డి, గర్ధస్ సతీష్, కంది శంకర్, బుర్ర శ్రీనివాస్, గంధే చిరంజీవి, నడి గోట్టు కిరణ్, పడాల శ్రీనివాస్, పెసరి హరీష్, మామిడి రమేష్, గుళ్ళ వెంకటేశం, చీముర్తి తిరుపతి, బండి ఆది రెడ్డి, పింగిలి రాంరెడ్డి, బూత్ అధ్యక్షులు శ్యమకుర శేఖర్ రెడ్డి,ధొంత కర్నకర్, ముద్ధిగిరి రాజు, మొర సంపత్ రెడ్డి, పెంద్యాల రాజేందర్, సంపత్ రెడ్డి,బండి సందీప్, కయ్యం రజనీకాంత్, జూపాక రాకేష్, నమిలికొండ ప్రశాంత్, గోపాగొని శ్రీనివాస్, గుళ్ళ రాజు, గుళ్ళ సంతోష్, యెన్నం సంతోష్, ఆకుల అజయ్, పీరల రవిందర్,సిద్దెంకి అనిల్, కంటే ప్రణయ్, జీరిపోతుల కుమార్, కట్ల సంపత్, మావురపు శరత్, నీల భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి కాళోజీ నారాయణ రావు

## - ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ ప్రజల గుండెల్లో, చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి ప్రజాకవి, తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ కాళోజీ నారాయణరావు అని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. మంగళవారం జిఎం కార్యాలయం నందు నిర్వహించిన స్వర్గీయ కాళోజీ నారాయణ రావు గారి 111వ జయంతి వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం ప్రతిధ్వనిగా కొనియాడ బడతారని, రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారంగా కవిత్వం రాసిన ప్రజాకవిగా



నిలిచారని తెలిపారు. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను కలమెత్తాడని, స్వాతంత్ర్య సమరయోధుడని, 1992 సంవత్సరంలో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడని, అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిందని, వారి పేరునా ఆరోగ్య విశ్వవిద్యాలయం, కాళోజీ కళాక్షేత్రం ఏర్పాటు చేసి తెలంగాణ సమాజం వారి సేవలను గౌరవించిందన్నారు. తెలంగాణ సాధనకు ఆయన చేసిన కృషి, దృఢ సంకల్పం రాష్ట్ర చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, ఏరియా సర్వే అధికారి జనార్ధన రెడ్డి, డిప్యూటీ ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ నైపుణ్యంతో ముందుకు సాగాలి

## - ఎస్వోటు జిఎం ఏం.రాంమోహన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతినిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ నైపుణ్యంతో ముందుకు సాగాలని ఆర్జీ-3 ఎస్వోటు జిఎం ఏం.రాంమోహన్ అన్నారు. రామగుండం -3 , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ %డ% గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను రామగుండం-3 ఏరియా ఎస్వోటు జిఎం యం. రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్ర మాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడల్లో పోటీలను నిర్వహిస్తుం దన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్, కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య తో పాటు ఇతర క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంకీర్తనకు ఎల్ ఓ సి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన కాంటాల సంకీర్తన అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. సంకీర్తన కుటుంబ సభ్యుల, కాంగ్రెస్ నాయకుల అభ్యర్ధన మేరకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి 2 లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి చెక్కును మంగళవారం హైదరాబాదులోని సెక్రటేరియట్లో సంకీర్తన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే విజయ రమణారావు అందజేశారు. ఈ సందర్భంగా గత నెల ఆగస్టు 28న 2 లక్షల 50 వేల రూపాయల చెక్కును , ప్రస్తుతం మంగళవారం మరో 2 లక్షల 50వేల రూపాయల చెక్కును మొత్తము ఇప్పటివరకు 5 లక్షల రూపాయల చెక్కులను సంకీర్తన కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మాజీ సర్పంచ్ అటికం శంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రావి సదానందం లు ఎమ్మెల్యే విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థులు క్రీడల్లో రాణించి దేశానికి పేరు తీసుకురావాలి

## - జగిత్యాల అర్బన్ ఎంఈవో చంద్రకళ

**సూర్య జగిత్యాల టౌన్**

పిల్లలు పాటలు ఆడడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం సమకూర్తుందని, భవిష్యత్తులో క్రీడల్లో రాణించి జిల్లాకు రాష్ట్రానికి దేశానికి పేరు తీసుకు రావాలని అర్బన్ మండల ఎంఈఓ చంద్రకళ ఆకాంక్షించారు. మంగళ వారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జగిత్యాల్ అర్బన్ మండల బాలికల 14,17 కబడ్డీ కోకో వాలీబాల్ సెలక్షన్స్ కు వివేకానంద మినిస్ట్రీలో నిర్వహించగా వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అర్బన్ మండలంలో ఉన్న దాదాపు 30 పాఠశాలలు నుండి 1000 మంది క్రీడాకారులు సెలక్షన్లలో పాల్గొన్నారు ఇక్కడ సెలెక్ట్ అయిన విద్యార్థులని జిల్లా స్థాయికి పంపిస్తామని మండల కన్వీనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధిక ,రమేష్ ,కవిత రాణి యమునా, రియాజ్,అజిత్ పి టి పి డి లు ప్రైవేట్ పాఠశాల పి ఈ టిలు పాల్గొన్నారు

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు

**సూర్య ఎలిగేడు**



మండలం లోని సుల్తాన్ పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన కు చెందిన జి రాములు కు స్కూల్ అసిస్టెంట్ కేడర్ లో (ఎస్ ఎ ఫిజికల్ సైన్స్), ఎం పి పి ఎస్ (ఎస్ జి టి) కేడర్ లో చందుపట్ల స్రవంతి కి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన్నారు.వారి లో ఎస్జీటీ కేడర్ లో చందుపట్ల స్రవంతి, ఎస్ జి టి, ఎంపిపిఎస్ స్రవంతి ప్రాథమిక పాఠశాల సుల్తాన్ పూర్ లో ఉత్తమ బోధనతోపాటు , విద్యార్థుల సంఖ్య 24 నుంచి 90 కి పెంచి హాజరు శాతం పెంచుటలో తమ వంతుగా విద్యార్థుల తల్లిదం డ్రులతో అనునిత్యం వారి కి టచ్ లో ఉన్నది.టీఎల్ఎం,ఎఫ్ ఎల్ ఎన్ లో పాఠశాల 80 శాతానికి పైగా ప్రగతిని చూపడంలో తన వంతు పాత్రను పోషించింది.. అదేవిధంగా జి.రాములు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, ఆటల్లో ప్రగతి సాధించిన విద్యార్థులకు తానే సొంతగా విద్యార్థులకు నగదు బహుమతులు ఇవ్వడం విద్యార్థుల సంఖ్యను పెంచడంలో తన వంతు పాత్రను పోషించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి అనసూరి నరేంద్ర చారి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పిడి సంతోష్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లి తండ్రులు గ్రామస్తులు వారిని మంగళవారం అభినందించారు.

# ఘనంగా తెలంగాణ తొలిపొద్దు కాళోజీ జయంతి వేడుకలు

**సూర్య ఇల్లంతకుంట**



తెలంగాణ తొలిపొద్దుగా పేరుపొందిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహనీయుడన్నారు. అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి, అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించిన కవి అని,ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకం అని విద్యార్థులకు సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు నయీమొద్దీన్, శ్రీనివాస్, లక్ష్మణ్, మమత, రాజశేఖర్, రమేష్ పాల్గొని కాళోజీ జీవిత విశేషాలు, తెలంగాణ భాషకు ఆయన చేసిన కృషిని వివరిస్తూ విద్యార్థులను ప్రేరేపించారు. విద్యార్థులు కవితలు, పాటలు, వ్యాసాలతో కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ జీఎం కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఫిషియేట్ జీఎం రాముడు హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కాళోజీ ప్రాశస్త్యతను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవిందర్, పర్సనల్ (డిజిఎం) అరవింద్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, ఐఈడీ డిజిఎం మురళి కృష్ణ, పర్చేస్ డిజిఎం రాంచంద్ర, ఎస్టేట్ ఆఫీసర్ సునీత, ఐటి మేడం అశ్విని, పర్సనల్ ఆఫీసర్ సాధన్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మహ్మద్ షరీఫ్, జూనియర్ ఇన్ స్పెక్టర్ పిపి రాజయ్య, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మతిభ్రమించి మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

- ఎల్లంపల్లి ప్రాజెక్టు కట్టింది శ్రీపాదరావు అనడం విడ్డూరమే - ప్రాజెక్టులను పూర్తి చేసిన చరిత్ర మాజీ సీఎం కేసీఆర్‌దే
- పోరాడి సాధించుకున్నతెలంగాణ రాష్ట్రం పరువు తీస్తున్నరు - సీఎం పక్కనే ఉండే మంత్రికి కూడా జ్ఞానం లేదని తెలుస్తోంది
- గవర్నర్..రాష్ట్రపతి స్పందించి ప్రభుత్వాన్ని రీకాల్ చేయాలే - సీఎంను, మంత్రులను పిచ్చి ఆస్పత్రికి పంపించాలని కోరుతున్నా
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**

రాష్ట్రాన్ని ముందుకు నడిపించాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం మంథనిలోని రాజగృహలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిట్టడం, ఒర్రడం తప్ప ఒక్క మంచి మాట మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. ఎప్పుడు మాట్లాడినా హైట్‌ల గురించి వెయిట్ గురించి తప్పితే మరోమాట లేదని, అసలు మీ హైట్‌కు తగ్గ మెదడు ఉందా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో పిచ్చికూతలు కూస్తుంటే చూస్తూ ఊరుకోలేక, ఈ సమాజం కోసం ఆలోచన చేసే వ్యక్తిగా మాట్లాడవలసి వస్తుంద న్నారు. హైదరాబాద్ నీళ్లు మూసి నది కి వెళ్లే కార్యక్రమ శంఖుస్థాపనలో ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు కట్టింది శ్రీపాదరావు అని, కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందంటూ మాట్లాడారని, అసలు ఎల్లంపల్లి ప్రాజెక్టుపై పూర్తిగా ముఖ్యమంత్రికి అవగాహన లేకపోవడం బాధాకర మన్నారు. 2004లో ఎల్లంపల్లి ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తే 2016లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి చేశారని గుర్తు చేశారు. 1999 ఏప్రిల్ 13న శ్రీపాదరావు మృతి చెందితే ఎల్లంపల్లి ప్రాజెక్టును ఎలా కట్టారో చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడే సమయంలో పక్కనే ఉన్న మంత్రి అయినా




చెప్పాలి కదా అది శ్రీపాదరావు కట్టించలేదని, అంటే చదువుకున్న మేధావి అని పక్కన ఉండే మంత్రికి కూడా తెలివి, జ్ఞానం లేదని తెలుస్తోంద న్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రివర్గంలో ఉన్న వారికి తెలివి లేదని తేలిందని విమర్శించారు.ఆనాడు ఎల్లంపల్లిని పూర్తి చేసిన హైదరాబాద్‌కు నీళ్లు తీసుకుపోయేవాళ్లు కాదని, మొబలైజేషన్ అడ్వాన్సులు తీసుకుని జేబులు నింపుకున్నారని, ఊర్లమీద పైపులు వేయడం తప్ప ఏమీ చేయలేదన్నారు. ఆనాడే జలయజ్ఞం ధనయజ్ఞమని ఊరూర ప్రచారం జరిగిందన్నారు. కాళేశ్వరం కూలిపోయిందని పదే పదే అంటున్న ముఖ్యమంత్రి ఇక్కడి వచ్చి చూస్తారా అని సవాల్ చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీవద్దకు వచ్చి ఏం డ్యామేజ్ అయిందో చూపించాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఆనాడు కేసీఆర్ ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తి చేశారని, నందిమేడారం గాయత్రిపంపుహౌజ్ పూర్తి చేసి అక్కడి నుంచి మిడ్ మానేరు, కొండపోచమ్మ, రంగనాయక్ సాగర్, మల్లన్న సాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్‌లను ఎస్సారెస్పీ వరద కాలువలో కలిపిన చరిత్ర కేసీఆర్‌దేనన్నారు. ఈనాడు అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పాలకులు తెల్లకల్లు తాగిన కోతుల్లా ఎగురుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటి వరకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, గొప్ప ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని, ఎక్కడ ఐదు వందల బోనస్ ఇవ్వాల్సి వస్తుందోనని యూరియా కొరత సృష్టించారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ వ్యవహారంపై భారత అత్యున్నత స్థానమైన ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌లు స్పందించి ఈ ప్రభుత్వాన్ని రీకాల్ చేయాలని ఆయన కోరారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసి ప్రపంచమంతా తిరిగి మనకు ప్రజాస్వామ్యం అందించారని, అలాంటి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆయన వాపోయారు. సంవిధాన్ బచావ్ అంటూ దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ తెలంగాణాపై దృష్టిపెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలకులకు పాలన చేతకాకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. సమాజం తిరుగబడకముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళ్లు తెరిచి మంచిగా మాట్లాడాలని, పక్కన తెలివికల వారిని కూర్చోబెట్టుకోవాలని హితవు పలికారు.

# సింగరేణిలో ఏఐటియుసి యూనియన్ ను బద్నాం చేసేందుకు కుట్రలు

## - మారుపేర్లు, విజిలెన్స్ బాధితుల ను ఉసిగొల్పడం సరికాదు
## - వారి సమస్య రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిది
## - సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ లో గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్న ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ను బద్నాం చేసేందుకు కొన్ని కార్మిక సంఘాలు కుట్రలు చేస్తున్నాయని ఆ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ లో ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉన్న మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లను కొన్ని కార్మిక సంఘాలు ఉసిగొలిపి తమ యూనియన్ కార్యాలయం ఎదుట ధర్నా చేపించడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్‌లకు సింగరేణి లో ఉద్యోగ అవకాశం కల్పించాలనే డిమాండ్ ఈరోజుది కాదని, గత తొమ్మిది సంవత్సరాలుగా వారు ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వం వారిని మోసం చేసిందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి 9 ఏండ్లు కాలయాపన చేశారని చెప్పారు. ఆ సమయంలో టీబీజీకేఎస్




గుర్తింపు సంఘం గా ఉండి ఏమీ చేయలేక అసమర్థ సంఘంగా మిగిలిపోయిందని అన్నారు. ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘంగా గెలిచిన తరువాత గత ఏడాది నవంబర్ 28 జరిగిన స్ట్రక్చర్డ్ సమావేశం లో ఇట్టి సమస్యను పరిష్కరించాలని యాజమాన్యాన్ని అడగడం జరిగిందని తెలిపారు. యాజమాన్యం వారికి ఎలా ఉద్యోగాలు ఇస్తాం.. ఇందుకు ఒప్పుకునేది లేదని యాజమాన్యం తెల్చి చెప్పినప్పటికీ, యాజమాన్యం వైఖరిని తప్పుపడుతూ వారికి న్యాయంగా ఉద్యోగాలు ఇవ్వాలని గట్టిగా పట్టుబడిందని గుర్తు చేశారు. మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లకు సంబంధించిన అంశం చట్ట పరిధిలో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం లోని అడ్వకేట్ జనరల్ కు పంపిస్తామని చెప్పి, పంపించి ఆరునెలలు గడిచిందని, ఇట్టి సమస్య రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉందని వివరించారు. ఏఐటీయుసి యూనియన్ ఎన్నో సార్లు సింగరేణి సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తున్నప్పటికీ, ముఖ్యమంత్రి బిజీ షెడ్యూల్ వల్ల అపాయింట్మెంట్ దొరకక ఆలస్యం జరుగుతుందని ఇందులో ఏఐటియుసి బాధ్యతగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ సమస్యను అడ్డం పెట్టకొని కొన్ని కార్మిక సంఘాలు, ఏఐటియుసి యూనియన్ వ్యతిరేకులు ఏఐటియుసి ని బద్నాం చెయ్యడానికే బాధితులతో తమ ఆఫీస్ ముందు ధర్నాలు చెయడం దుర్మార్గమైన చర్య అని, రాష్ట్ర ప్రభుత్వం పై సమస్య పరిష్కారానికి ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఆందోళన చేస్తున్న మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లతో సీతారామయ్య మాట్లాడి సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోవస్తానని హామీ ఇచ్చారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజు, రాష్ట్ర సమితి నాయకులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, ఏఐటియుసి నాయకులు అక్బర్ అలీ, బి.సుదర్శన్, దాసరి శ్రీనివాస్, బలుసు రవి, అజీం పాషా, బుర్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 19న గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

- ఎపిఎ జిఎం కొలిపాక నాగేశ్వరరావు

**సూర్య సెంటినరీ కాలనీ**



ఈ నెల 19న గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నామని అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ కార్యాలయం వారి ఆదేశాల మేరకు అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల లోని అడ్రియాల లాంగ్ వాల్ గనిలో విధులు నిర్వహిస్తూ 2025 సంవత్సరంలో జనవరి మాసం నుండి ఆగస్టు మాసం వరకు 80 మస్టర్ల కంటే తక్కువ హాజరు నమోదు చేసిన ఉద్యోగులకు సెంటినరీ కాలనీలోని సి.ఎస్.సి.ఓ.ఎ. క్లబ్ నందు ఈ నెల 19న ఉదయం 9 గంటల నుండి గైర్హాజరు కౌన్సిలింగ్ నిర్వహించబడునని తెలిపారు. కావున సదరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో గైర్హాజరుకు సంబంధించిన ధ్రువపత్రాలను వెంట తీసుకొని, ఈ కౌన్సిలింగ్ కు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. సంబంధిత గనుల సంక్షేమాధికారులు గైర్హాజరు ఉద్యోగులకు తెలియజేసి, వారి కుటుంబ సభ్యులతో సహ హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు.

# ఫొటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరణ.

- చిగురుమామిడి ఎస్ ఐ ఆర్ సాయికృష్ణ చేతుల మీదుగా.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల ఫోటో%ఓ% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కూన సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19 నుంచి 21వ తేది వరకు నార్సింగ్ లో ఓం కన్వెన్షన్ లో నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ చిగురుమామిడి మండల SIఆర్ సాయికృష్ణ గ చేతులమీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు, ప్రధాన కార్యదర్శి భూమన్న, కోశాధికారి మధుసూదన్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి గౌరవ సలహాదారు మంచికట్ల కనకయ్య ,బొరిగెల సదానందం, పెనుకుల సురేష్,ప్రధాన కార్యదర్శి మ్యాదర అనిల్ కుమార్, కోశాధికారి మల్యాల వెంకటేష్, బోయిని సంపత్,పెందోట రఘునాథా చారి,మెరుగు శ్రీనివాస్,ముక్కెర శేషు, ఆంజనేయులు గార్లు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి రూ. లక్ష ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం గొర్రెగుండంకు చెందిన గండ్ర వంశీధర్ రావు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా మంగళవారం జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ద్వారా 1 లక్ష ఇన్సూరెన్స్ చెక్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు ఆయిల్నేని సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు ,ఉపాధ్యక్షులు బందారి దివాకర్ రావు, సురిగినేని కమలాకర్ రావు, కోశాధికారి వెన్నమనేని కృష్ణ రావు ,సంఘటిత కార్యదర్శులు ఆయిల్నేని రవీందర్ రావు ,ఇమ్మానేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు:మేన్నేని సురేందర్ రావు ,తాండ్ర అనిల్ రావు , యాచమనేని అజయ్ రావు, మెన్నేని ప్రవీణ్ రావు, పునుగోటి సురేందర్ రావు నేషనల్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ అధికారి గండ్ర రామేశ్వర్ రావు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన సదస్సు

**సూర్య మంథని**

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని లింగ నిర్ధారణ చేసేవారు, చేయించుకున్న వారు, ప్రోత్సహించిన వారు లింగ నిర్ధారణ చట్టం రీత్యా శిక్షార్హులు అని మహిళలు, పిల్లల రక్షణ చట్టాల గురించి మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్,నషా ముక్త్ భారత్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఒక్కరూ మహిళల బాలల హక్కుల చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.అత్యవసర సమయాల్లో ఉపయోగపడే హెల్ప్‌లైన్ నెంబర్ల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. మాధురి,డాక్టర్. సృజన్, సోషల్ వర్కర్ శ్యామల, శ్రావణ్, నషముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, చైల్డ్ హెల్ప్‌లైన్ కౌన్సిలర్ రేణుకుంట్ల సతీష్,చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ హరీష్, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# రికార్డు నిర్వహణలో ఆధునిక పరిజ్ఞానం వినియోగం పై దృష్టి సారించాలి

## - ఈడి బి.వెంకన్న జాదవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రికార్డు నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఈడి(కోల్-మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న జాదవ్ అన్నారు. కొత్తగూడెం సెంట్రల్ స్టోర్స్ ను ఆయన సందర్శించి పరిశీలించారు. కొత్తగూడెం సెంట్రల్ స్టోర్స్‌లో నిర్వహణ వ్యవస్థ, మెటీరియల్ సరఫరా విధానాలు, నిల్వలు, సురక్షా ప్రమాణాలను సింగరేణి సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ %ం% ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



(కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న జాదవ్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్స్ కార్యకలాపాలపై ఆరా తీసి, సరుకుల రసీదు నుండి సరఫరా వరకు ఉన్న ప్రతి దశలో ఖచ్చితత్వం, పారదర్శకత, ట్రేసబిలిటీ ఉండాలని సూచించారు. సరుకుల నిల్వలో సిస్టమేటిక్ పద్ధతులు పాటించడంపై, రికార్డు నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆయన అన్నారు. స్టోర్స్‌లో పదార్థాల సరఫరా సమయస్ఫూర్తిగా జరిగేలా చూడటం, రిపేర్ మరియు మెయింటెనెన్స్‌కు అవసరమైన మెటీరియల్స్ ముందుగానే సిద్ధంగా ఉండేలా ప్లానింగ్ మెరుగుపరచాలని ఆయన సూచించారు.ఈ సందర్భనలో జీఎం (ఈఅండ్ఎం)పాలవర్తి ఎలీషా, ఎజిఎం రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి కాళోజీ నారాయణ రావు

## - ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ప్రజల గుండెల్లో, చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి ప్రజాకవి, తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ కాళోజీ నారాయణరావు అని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. మంగళవారం జిఎం కార్యాలయం నందు నిర్వహించిన స్వర్గీయ కాళోజీ నారాయణ రావు గారి 111వ జయంతి వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం ప్రతిధ్వనిగా కొనియాడబడతారని, రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారంగా కవిత్వం రాసిన ప్రజాకవిగా నిలిచారని తెలిపారు. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను కలమెత్తాడని, స్వాతంత్ర్య సమరయోధుడని, 1992 సంవత్సరంలో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడని, అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిందని, వారి పేరునా ఆరోగ్య విశ్వవిద్యాలయం, కాళోజీ కళాక్షేత్రం ఏర్పాటు చేసి తెలంగాణ సమాజం వారి సేవలను గౌరవించిందన్నారు. తెలంగాణ సాధనకు ఆయన చేసిన కృషి, దృఢ సంకల్పం రాష్ట్ర చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, ఏరియా సర్వే అధికారి జనార్ధన రెడ్డి, డిప్యూటీ ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా తీవ్ర కొరత

## - రైతుల పంటలకు సరిపడా యూరియ దొరక్క ఇబ్బందులు

## - రైతు ఐక్యవేదిక అధ్యక్షులు ఏలేటి నర్సింహారెడ్డి

**సూర్య, కొడిమ్యాల**

ఆ జిల్లాలో ప్రస్తుతం పంటల పెరుగుదల దశలో యూరియా ఎరువుల కొరత ఏర్పడింది. పంటలకు అవసరమైన యూరియా సరఫరా తగిన విధంగా అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా లేకపోవడం వల్ల పంట దిగుబడులు తగ్గిపోవచ్చని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో రైతు ఐక్య వేదిక తరపున జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ కి వినతి పత్రం సమర్పించమన్నారు వెంటనే చర్యలు తీసుకొని జిల్లాకు సరిపడా యూరియా ఎరువులు కేటాయించి రైతుల సమస్యను పరిష్కరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు,ఇట్టి కార్యక్రమములో ఏలేటి నర్సింహా రెడ్డి,సురభి సాగర్ రావు, రేకులపెల్లి తిరుపతి రెడ్డి,రాచకొండ చెంద్రమోహన్, అఖిల్, రైతులు పాల్గొన్నారు.

# రంగనాథ శర్మను సన్మానించిన దేవిక రాజశేఖర్ గౌడ్

**సూర్య, రామడుగు**

రామడుగుమండలం రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాధానోపాధ్యాయులు జి. పి. వి.రంగనాథ శర్మ మండల విద్యా అధికారిగా బాధ్యతలు చేపట్టినందున మంగళవారం రుద్రారం తాజా మాజీ ఎంపిటి సి గుర్రం దేవిక రాజశేఖర్ గౌడ్ శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



# కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవడమే సర్కార్ లక్ష్యం

## - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

## - 62 మందికి రూ.19.97 లక్షల విలువ చేసే చెక్కులు పంపిణి

**సూర్య, తిమ్మాపూర్**

ప్రభుత్వవైద్యపరమైన ఇబ్బందుల్లో ఉన్న పేదలకు చేదోడు వాదోడుగా ఉండాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 62 మందికి 19.97 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులతోపాటు మరో 17 మందికి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయడం, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే సీఎంఆర్ఎఫ్ నుంచి సహాయాలు అందజేస్తున్నదని వివరించారు. వైద్యం కోసం ఖర్చు పెట్టిన మొత్తాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఇవ్వలేకున్నా కొంత మేరకు ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తున్నదని ఆయన వివరించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకం దారులకు ఉచిత విద్యుత్తు, చౌకధరల దుకాణాల ద్వారా దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పంపిణీ అందజేస్తూ పేదల కడుపులు నింపుతున్నామన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఆదరణ చూపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, అనభేరి రాధాకిషన్ రావు, చింతల లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, జి.సంపత్ రెడ్డి, గుంటి మల్లేశ్, పెంట వినోద్ కుమార్, కాసర్ల సంపత్, వీర చంద్రారెడ్డి, కంది అశోక్ రెడ్డిత పాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా కాలోజి నారాయణరావు జయంతి వేడుకలు.

**సూర్య, రామడుగు**

తెలుగు రచయిత, పద్మ విభూషణ్ కీర్తిశేషులు కాలోజీ నారాయణరావు 111 జయంతి సందర్భంగా కాలోజీ చిత్రపటానికి బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కరీంనగర్ రేకుర్తిలోనికాళోజి నగర్ లోనీ కాళోజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా కవి కాళోజి జయంతి సెప్టెంబర్ 9 నీ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవం గా ప్రకటించిందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, సంకిటి శ్రీనివాస రెడ్డి, గంట నరసింహారెడ్డి, జాడి అశోక్, పోచమ్మ వాడ అధ్యక్షులు కిషన్, కాళోజి నగర్ వాసులు రాజమౌళి ,గురువయ్య, సుదర్శన్ ,రవీందర్ రెడ్డి, రవీందర్, జంపయ్య, పాల్గొన్నారు



# ప్రధాని జన్మదినం సందర్భంగా సేవాపక్షం విజయవంతం చేయాలి

## - బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి

**సూర్య, రాజన్న**

ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవాపక్షం" కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లాలో విజయవంతం చేయాలని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం సేవాపక్షం కార్యక్రమం పై నిర్వహించిన జిల్లా కార్యశాలకు జిల్లా కన్వీనర్ సిరికొండ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథి బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్,అల్లాడి రమేష్ లతోపాటు రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ ప్రధాని జన్మదిన సందర్భంగా జిల్లాలో స్వచ్ఛ భారత్, రక్తదాన శిబిరం, పేదలకు, వికలాంగులకు సహకరించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టి "సేవాపక్షం" విజయవంతం చేసేందుకు కృషి చేయాలని బిజెపి కేడర్ కు సూచించారు. ఈ సమావేశంలో ఓ బి సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్, పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బంద మల్లేశం, శీలం రాజు, ఉపాధ్యక్షురాలు బర్కం లక్ష్మి, సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, కో కన్వీనర్ పల్లం అన్నపూర్ణ, సక్రియ కార్యకర్త సంతోష్ బాబు,కార్తీక్ రెడ్డి,మానుక కుమార్,సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, రాష్ట్ర, జిల్లా పదాధికారులు సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు,కన్వీనర్లు,కో కన్వీనర్లు పాల్గొన్నారు.

### ప్రెస్ క్లబ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య, గంగాధర**



గంగాధర మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులను ఎంపీడీవో దమ్మని రాము, ఎంపీఓ గౌరీ రమేష్ మంగళవారం పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణ పనులు పూర్తయితే ప్రెస్ మీట్ లు పెట్టడానికి అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో భవన నిర్మాణ పనులు చేస్తున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జారతి రాజిరెడ్డి తెలిపారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపుతున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజిరెడ్డి, సభ్యులను ఎంపీడీవో, ఎంపీ ఓ అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జిల్లెల్ల లచ్చయ్య తదితరులు ఉన్నారు.

# గ్రామ పాలన అధికారులు నిజాయితీతో పని చేయాలి

## - జిల్లా కలెక్టర్ నియామకపు ఉత్తర్వులు అందజేత

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ పూర్తయిన వారికి వివిధ క్లస్టర్లకు కేటాయించిన గ్రామ పాలన అధికారులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ క్లస్టర్లకు కేటాయించిన నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో నమ్మకంతో మిమ్ములను ఇతర శాఖల మళ్లీ రెవెన్యూ శాఖలోకి తీసుకొని విధులను అప్పగించడం జరిగిందని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మీకు కేటాయించిన క్లస్టర్లలో రెవెన్యూ విధుల సక్రమంగా నిర్వహించి ప్రభుత్వ భూముల సంరక్షణ, భూభారతి చట్టం అమలు, ఇతర రెవెన్యూ శాఖ సంబంధించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీవో వీణ, కలెక్టరేట్ ఏవో సైద్ అహ్మద్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో విద్యార్థులకు అరిగోసలు

## - బిఆర్ఎస్వి నియోజకవర్గ నేత పోతు అనిల్ కుమార్

**సూర్య వేములవాడ**



కాంగ్రెస్ హయాంలో విద్యార్థులు అరిగోసలు పడుతున్నారని బిఆర్ఎస్వి నియోజకవర్గ నేత పోతు అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో బి ఆర్ ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా తరువాత ఆరో తరగతి నుండి బిటేక్ డాక్టర్ చదివే విద్యార్థులు ప్రతి ఒక్కరు ధర్నాలు, నిరసనలు చేస్తున్నారని మండిపడ్డారు. అగ్రహారం జెఎన్టీయూ విద్యార్థులు మొన్నటి రోజున ధర్నా చేస్తే వారి హక్కుల కోసం వారి మౌలిక వసతుల కోసం ఫ్యాకాలిటి కోసం దర్నలు చేస్తే వారిని అరెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదని, పార్టీలు దర్నలు చేసిన చదువుకునే విద్యార్థులు ధర్నాలు చేసిన కాంగ్రెస్ హయాంలో అరెస్టులు చేయడం కాంగ్రెస్ పార్టీ అధికార అహంకారంకు నిదర్శనం అన్నారు. గత ఎంఎల్ఏ అయిన ప్రస్తుత ఎం ఎల్ ఏ అయిన ఇప్పటి వరకు విద్యార్థుల కోసం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కి విద్యార్థులతో మాట్లడిన నాయకుడు నియోజకవర్గంలో వున్న పాపాణ పోలేదు అని అన్నారు.మొట్ట మొదటి సారి చల్మెడ లక్ష్మీనర్సింహారావు స్టేషన్‌కు వెళ్లి విద్యార్థులకు ధైర్యాన్ని నింపిన గొప్ప నాయకుడు అన్నారు. చల్మెడ ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రి లేకపోవడం వారి పాలనకు నిదర్శనం అన్నారు. విద్యార్థల న్యాయమైన డిమాండ్స్ తీర్చకపోతే బీఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని, వెంటనే కలెక్టర్ కళాశాలను సందర్శించాలని, విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని, వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలనీ కోరారు. కార్యక్రమంలో ఎండి పర్వేజ్, రాకేష్, శివసాయి, చరకు వంశీ వున్నారు.

## యూరియా గోస తీర్చండి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



యూరియా కొరత మూలంగా రైతులు గోస పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి అవసరం మేరకు యూరియాను అందించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కల్లేపల్లి అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని గ్రోమోర్ సెంటర్ వద్ద రైతులు యూరియా కోసం ఉదయం నుండి బారులు తీరారు. గ్రోమోర్ సిబ్బంది చిట్టీలు ఇచ్చి యూరియా లేదని చెప్పడంతో ఆగ్రహించిన రైతులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై రాస్తా రోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకుడు అశోక్ మాట్లాడుతూ అధికారులు ఒకవైపు యూరియా కొరత లేదని చెప్తూనే రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు, అధికారులు కుమ్మక్కై రైతులను యూరియా కోసం ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు, అధికారులు రాస్తారోకో పట్టణ ప్రదేశానికి చేరుకొని రైతులందరికీ యూరియా అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జిల్లాల ప్రశాంత్ ఆర్ల సందీప్, మోదుగుపల్లి శ్రావణ్,గొర్రెంకల సురేష్, రైతులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఏది?

**- జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి**

**సూర్య, ఇల్లందకుంట**



ఉభయ తెలుగు రాష్ట్రాల్లో యూరియా కొరత కారణంగా అన్నదాత కన్నీరు కారుస్తున్నారని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ఆరోపించారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లనే అన్నదాత యూరియా కోసం ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకలి తీర్చే అన్నదాతకే కన్నీరు మిగిలిందని యూరియా కోసం లైన్లో నిలబడిన నిరాశే మిగులుతుందని ప్రభుత్వాల చిత్తశుద్ధి ఏమైందని ఆయన ప్రశ్నించారు? దేశానికి అన్నం పెట్టే రైతుల కోసం ఆలోచించని ప్రభుత్వాలు ఉండి లేనట్టేనా? సరిపడ యూరియాను వెంటనే రైతులకు అందించి ప్రభుత్వాల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని రైతుల పక్షాన వాసు వడ్లూరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు దండే రమేష్ (ఠాగూర్) తండ్రి రాజయ్య మరణించగా వారి అంతిమయాత్ర లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని వారి పార్థివ దేహాన్నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహనా సదస్సు

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలో ఆయిల్ పామ్ సాగు పద్ధతుల పై, తోటల యాజమాన్యం, ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదుపాయాల గురించి రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జగిత్యాల ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జి. శ్యాంప్రసాద్ రైతులను ఉద్దేశించి జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయబడుతుంది అని, త్వరలోనే యశ్వంతరవుపేట గ్రామంలో లోహియా కంపెనీ వారు ఫ్యాక్టరీ నిర్మాణం చేపడుతున్నారని తెలుపుతూ, ఒకవేళ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి కావడానికి ఆలస్యం జరిగినా పంట దిగుబడి కొని రైతులకు వారం రోజుల్లో డబ్బులు ఖతాలకు జమ చేసే పూర్తి భాధ్యత లోహియా కంపెనీ భరిస్తుందని తెలిపారు. ఈ మేరకు వారికి ప్రభుత్వంతో ఒప్పందం జరిగిందని తెలిపారు.తదుపరి గ్రామంలో గల ఆయిల్ పాం తోటలను రైతులతో కలిసి సందర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మండల వ్యవసాయ అధికారి జ్యోతి, రాజేష్ (ఏ ఈ ఓ), అనిల్ కుమార్ (హెచ్ఈ), లోహియా కంపెనీ జిల్లా మేనేజర్ విజయ్ భరత్ పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్

**సూర్య జగిత్యాల**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) జగిత్యాల జిల్లా అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ఇమ్రాన్ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలో వినాయక నవరాత్రులు, నిమజ్జన ఉత్సవాలను జిల్లా పోలీస్ శాఖా ప్రశాంతంగా నిర్వహించడం పట్ల జర్నలిస్ట్ ఫెడరేషన్ నేత మహమ్మద్ ఇమ్రాన్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## 2 ఎకరాలకు... ఒక యూరియా బ్యాగ్...

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లద్నాపూర్ డిసిఎంఎస్ సెంటర్ కు యూరియా చేరింది. ఈ మేరకు మంగళవారం ఉదయాన్నే యూరియా కోసం రైతులు బారులు తీరారు. 340 బస్తాలు వచ్చినట్టు మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. రెండు ఎకరాల భూమికి ఒక యూరియా బస్తాను అందించారు. హెడ్ కానిస్టేబుల్ బోట్ల చేరాలు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**సూర్య వేములవాడ**



వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఆరోగ్యశాఖ రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల్లో ఎత్తు, బరువు, రక్తహిమోగ్లోబిన్ (హెచ్ బి) తదితర టెస్టులు చేశారు. విద్యార్థుల్లో ఎవరైనా ఆరోగ్య సమస్యలు లేదా లోపాలు గమనించిన పక్షంలో వారిని వేములవాడ ఏరియా హాస్పిటల్‌కి ఆన్‌లైన్ ద్వారా రిఫర్ చేశారు.ఈ కార్యక్రమంలో డా.పి. లహెూరికా (మెడికల్ ఆఫీసర్),డా. పి. పెరుమల్ (మెడికల్ ఆఫీసర్), ఎండి ఘౌస్ (ఫార్మసిస్ట్), సౌజన్య (ఏఎన్ఎం), సిరిశ (ఆశా) విద్యార్థుల ఆరోగ్య పరీక్షల్లో సేవలు అందించారు.ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సీహెచ్ శరత్ కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ అంజయ్య, శేఖర్, లత, సంతోష్, స్వప్న, దేవయ్య, రవీందర్, మూర్తి, వెంకటేశ్వర్లు, మహేందర్ రెడ్డి, అశోక్, జ్యోతి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



ప్రజా కవి కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్‌లో మంగళవారం విద్యార్థిని విద్యార్థులతో కలిసి సాంస్కృతిక ప్రదర్శనలతో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేపట్టిన, నృత్యాలు, బుర్రకథ, పరమానంద శిష్యులు, తెలంగాణా పదాలు, తెలంగాణ సామెతలు లాంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కొండయ్య మాట్లాడుతూ "పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది" అంటూ తన జీవితాన్ని ధారపోసిన మహెూన్నత వ్యక్తి ప్రజాకవి కాళోజి అని ఆయన రాసిన పలు కవితలు, రచనలు తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, స్వప్న, పూర్ణచందర్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పంచాయతీ కార్యదర్శు లు గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని డివిజనల్ పంచాయతీ అధికారి వేణు గోపాల్ సూచించారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రెగ్యులర్ శానిటేషన్ నిర్వహించాలని బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్, ప్రతిరోజు పాగింగ్ చేయాలని, వైకుంఠధామాల నిర్వహణ రిజిస్టర్ ఎంట్రీ చేయాలని, త్రాగునీటి సమస్యలు కనీస వసతుల కల్పన మొదలగు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ముఖ్యంగా విజి బుల్ క్లీనింగ్ ఉండాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా సిటిజన్ సర్వీస్ మరియు హౌస్ ట్రేడ్ లైసెన్స్ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని, సానిటేషన్ నిర్వహణ, చెత్త సేకరణ, సేగ్రిగేషన్ షెడ్డు నిర్వహణ, ప్లాస్టిక్ సేకరణ చెయ్యాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పూర్ణచందర్ రావు, ఎంపీఓ మహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, సూపరిండెంట్ శ్రీధర్, సీనియర్ అసి స్టెంట్ రంగు రవి, జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మేడిపల్లి భూములపై ఆర్డీఓ సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మేడిపల్లి శివారులోని భూముల సేకరణపై బుధవారం మంథని ఆర్డీఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించనున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ కు 203 ఎకరాల భూసేకరణ చేస్తున్న విషయం విదితమే.

# మోత్కురావుపేట్ చందుర్తి రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

**- యూరియా అంధక రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు**
**- కలికోట సూరమ్మ చెరువు పనులు వెంటనే పూర్తి చేయాలి**

**మేడిపల్లి / భీమారం**



రెండు మండలాలలోని పలు గ్రామాలలోని కుటుంబాలను మంగళవారం రోజు పరామర్శించేందుకు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మడ లక్ష్మీనరసింహా రావు మండలంలోని గోవిందారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గెలిచి 21 నెలలు గడుస్తున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో విఫలమైనారని దుయ్యబట్టారు. గెలిచిన మూడు నెలలలో మోత్కరావుపేట్ చందుర్తి రోడ్డు పూర్తి చేసి బస్సులు నడుపుతానని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఇప్పుడు కుంటి సాకులు చెబుతున్నారని అన్నారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో కోనరావుపేట మండలం వెంకట్రావుపేట వద్ద భూమిని సేకరించి అధికారులకు అప్పగించామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్డును ఎందుకు నిర్మాణం చేయడం లేదు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలుపాలని కోరారు. రాజలింగంపేట్ చెరువు కట్ట బీ ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ హయంలో తెగిపోతే తాత్కాలికంగా 3 లక్షల రూపాయలతో మరమ్మతు చేసి పూర్తిస్థాయిలో నిర్మాణం చేపడతాం అనే క్రమంలో ప్రభుత్వం మారడంతో రాజలింగంపేట్ దేశాయిపల్లి వంతెన, చెరువు కట్ట నిర్మాణ పనులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎందుకు చేపట్టడం లేదని, వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని ఇక్కడి రోడ్లను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. యూరియా విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు తీవ్ర నష్టం కలిగించిందని దుయ్య బట్టారు. జగిత్యాల జిల్లాకు 30 వేల మెట్రిక్ టన్నులు యూరియా అవసరముండగా 24 వేల 70 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటివరకు వచ్చిందని అన్నారు. 5930 మెట్రిక్ టన్నుల యూరియా రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు పూర్తి చేస్తామని కొబ్బరికాయలు కొట్టారు, భూ సేకరణ విషయంలో చిత్తశుద్ధి లేక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ భాష, యాస, అంతరాత్మ కాళోజీ నారాయణరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రముఖ ప్రజా కవి కాళోజీ నారాయణ రావు నిఖార్సయిన తెలంగాణ వాదిగా పేరు తెచ్చుకున్నారని, తెలంగాణ భాష, యాసతో పాటు తెలంగాణ అంతరాత్మగా కూడా ఆయన రచనలు నిలిచాయని జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్) తాడబోయిన శ్రీనివాస్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన కాళోజీ నారాయణ రావు జయంతి కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. అన్యాయాలు, అక్రమాలపైన ఆయన కలం ఝులిపించడమే కాకుండా, ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని, పౌరహక్కుల ఉద్యమంలో ప్రజల పక్షాన నిలబడ్డారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ మరియు సింగరేణి ప్రాతినిధ్య కార్మిక సంఘం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు పీడిత ప్రజల గొంతుకగా తన రచనలు సాగించారని, ఆయనకు సముచిత గౌరవం కల్పిస్తూ అధికారికంగా వారి జయంతిని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణిలో నేటి నుంచి 54వ జోనల్ "రెస్క్యూ" పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో బుధవారం నుంచి 54వ జోనల్ "రెస్క్యూ" పోటీలు జరుగనున్నాయి. ఆర్జీ-2 డివిజన్ 8వ కాలనీ లోని మైన్స్ రెస్క్యూ స్టేషన్ లో ఈ పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలు సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ ఆదేశాలతో డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), గౌతం పొట్రూ(పా), మోకాళ్ళ తిరుమలరావు (ఈఅండ్ఎం), డిజిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. పోటీలకు రెస్క్యూ స్టేషన్ ముస్తాబవుతోంది. ఈ పోటీలలో 6 పురుషుల, మహిళా రెస్క్యూ జట్లు పాల్గొంటాయి. 10వ తేదీన ఉదయం ఈ పోటీలను ప్రారంభిస్తారు. జిడికె-7 ఎల్ఈపి గనిలో రెస్క్యూ పోటీలు నిర్వహిస్తారు. సుమారు 20 మంది డిజిఎంఎస్ అధికారులు జట్ల పనితీరును పర్యవేక్షించి, మూల్యాంకనం చేస్తారు. 11వ తేదీన సాయంత్రం 4:00 గంటలకు ముగింపు ఫంక్షన్ జరుగుతుంది. ఈ సందర్భంగా విజేత జట్లకు బహుమతులను ప్రదానం చేస్తారు. ఈ సందర్భంగా సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య, రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం సుంకరి మధుసూదన్, రెస్క్యూ సూపరింటెంట్ గంట రాజేందర్ రెడ్డి పనులను పర్యవేక్షిస్తున్నారు.




## ఈ నెల 10న ముదిరాజ్ హక్కుల సాధన సభను విజయవంతం చేయండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



ముదిరాజ్ హక్కుల సాధన కోసం ఈ నెల 10న కరీంనగర్ లో తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాన్ని జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుంకనబోయిన మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం ముదిరాజులను బిసి డి నుండి బీసీ ఏ గ్రూపులోకి మార్చాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర జనాభాలో 60 లక్షల జనాభా కలిగిన ముదిరాజులు అన్ని రంగాలలో వెనుకబడిపోయా రని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమెంతో మాకంతే అవకాశం కల్పించాలని కోరారు.57 సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్య కార్మికునికి 5000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజుల హక్కుల సాధన కోసం ఈ నెల 10న కరీంనగర్ లో తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుంకనబోయిన మహేష్,ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము,గౌరవ అధ్యక్షులు కర్నాల భద్రాచలం,జిల్లా ఫిషరీ,జిల్లా ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్రం,రాష్ట్ర టీఎంపీఎస్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయిన దేవరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ కాశబోయిన శేఖర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగని రవి ముదిరాజ్,డైరెక్టర్ కూనవేణి పరుశరాములు,ముదిరాజ్ సంఘం పట్టణాధ్యక్షు డు వంకాయల కార్తీక్, రాష్ట్ర కార్యదర్శి తలారి రవి ముదిరాజ్,జిల్లా ఉపాధ్యక్షుడు పంబాల దేవరాజ్, చోక్కల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**- ఎస్సై వేముల లక్ష్మణ్**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో ఎలాంటి అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న దిలీప్, సతీష్, అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వేముల లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎలాంటి అనుమతి లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తప్పవని అన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- చందుర్తి ఎస్సై జె. రమేష్**

**సూర్య చందుర్తి.**

ఈ నెల జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు,వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు,బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం ఎస్సై రమేష్ సూచించారు.

## విద్యా రంగంలో సేవలు అందించినందుకు సన్మానం

**- రామగిరి ఎంఈఓ ఎనగందుల కొమురయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యా రంగంలో సేవలు అందించినందుకు పలువురు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగిందని ఎంఈఓ ఎనగందుల కొమురయ్య అన్నారు. కల్వచెర్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం 12 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఏం.చంద్రయ్య, కె.వి.విజయ్ కుమార్ (వెంకట్రావు పల్లె), డి.వసుంధర, పి.రఘు(సుందిళ్ల), డి.వనజ, సిహెచ్. చంద్రశేఖరరెడ్డి(కల్వచెర్ల), ఆర్.శ్రీనివాస్(చందనాపూర్), ఏం.సుకుమార్ (నాగేపల్లి), ఎం.ఈశ్వరమ్మ(సెంటినరీ కాలనీ), జె.కమల(బర్పాటి పల్లి), పి.సుజాత(ఉప్పర్ల కేసారం), ఏం.మంజులత(బేగంపేట) లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం.డి.వనజ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ టి. శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు బానిసయై ఉజ్వల భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు సహకరించాలని రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్ అన్నారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో గల కుర్మపల్లె వద్ద ఎస్ఐ టి.శ్రీనివాస్ ప్రజలకు సైబర్ నేరాలు, మహిళల పట్ల జరిగే నేరాలు, డయల్ 100 ప్రాముఖ్యతలపై అవగాహన కల్పించారు.

## గాయపడ్డ కార్మికుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మంగళవారం Rg-3 ALP మైన్ TGBKS ఫిట్ సెక్రటరీ దాసరి మల్లేష్ పరామర్శించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను కలసి యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో TGBKS అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ఐలీ శ్రీనివాస్, నాగేల్లి సాంబయ్య, శ్రావణ్, గుడెల్లి రాంచందర్, ముక్కెర మొగిలి, కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అశోక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఏపిఏలో విధులు నిర్వహిస్తున్న గోషిక అశోక్ హెచ్ఎంఎస్ సెంట్రల్ కమిటీ మెంబర్ నుండి డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా గోషిక అశోక్ ను ఏఎల్ పి ఎస్సీ, ఎస్టీ(140/2018) ఆర్జీ-3 ఉపాధ్యక్షులు బత్తుల శంకర్, కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ పి ఫిట్ కార్యదర్శి ఎం.శంకర్, దయాల్ శర్మ, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, గని కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు పార్టీలకతీతంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.భారత రాష్ట్ర సమితి తెలంగాణ భవనంలో కాలోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తిన ఎగిసిపడేలా తన కవిత్వం ద్వారా ప్రజలను మేల్కొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.కెసిఆర్ కు అత్యంత సన్నిహితంగా ఉంటూ తెలంగాణ కాంక్ష కోసం తనదైన పాత్రను పోషించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి,మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.